News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :65 | ఖమ్మం | మంగళవారం, ఏప్రిల్ 23, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# మోదీకి ఓటమి భయం

## అందుకే మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు

## ఏం చేసినా.. వచ్చేది ఇండియా కూటమి సర్కారే

## రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఓడిస్తే పథకాలు ఆగిపోతయ్

## అక్కడ మోదీ, ఇక్కడ కేసీఆర్.. ఇద్దరూ తోడు దొంగలే

## పదేళ్లు వారిని చూశారు.. ఇక కాంగ్రెస్‌ను దీవించండి

## జీవన్‌రెడ్డిని గెలిపిస్తే కేంద్ర మంత్రిని చేసే బాధ్యత నాది

## పసుపు బోర్డు ఏర్పాటు జీవోలో నిజామాబాద్ పేరేది?

## బండిని, గుండును ప్రజలు నమ్మరు: సీఎం రేవంత్



సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రధాని మోదీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని, ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను గుంజుకొని ముస్లింలకు పంచుతారన్న మోదీ ఆరోపణలను ఆయన ఖండించారు. “ఇది సాధ్యమేనా.!? రాజ్యాంగం ప్రకారం ఎవరి ఆస్తులను ఎవరూ తీసుకునే హక్కు లేదు. దేశాన్ని మత ప్రాతిపదికన విభజించి రాజకీయ లబ్ధి పొందాలని మోదీ చూస్తున్నారు” అని విమర్శించారు. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలతోపాటు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలోని అంతాయపల్లిలో సోమవారం నిర్వహించిన జనజాతర సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మతాల ఆధారంగా ఎవరి నమ్మకాలు వారికి ఉంటాయని, దేవుడు గుడిలో ఉండాలని, భక్తి గుండెల్లో ఉండాలని అభిప్రాయపడ్డారు. రాముడు బీజేపీ వాళ్లకే కాదు.. తమకూ దేవుడేనని, ఇతర దేవుళ్లను కూడా తాము ఆరాధిస్తామని తెలిపారు. నేను హిందువునైనందుకు గర్విస్తానని, అదే సమయంలో ఇతర మతాలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. మతసామరస్యాన్ని కాపాడే కాంగ్రెసను గెలిపించాలని పిలుపునిచ్చారు. “రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఢిల్లీలో మోదీ, గల్లీలో కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. సీఎంగా కేసీఆర్, పీఎంగా మోదీ పదేళ్ల పాటు ఉండి.. ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదు. వంద రోజుల్లోనే ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన మా ప్రభుత్వాన్ని మాత్రం పడగొట్టాలంటున్నారు. మరి పదేళ్లు అధికారంలో ఉన్నోళ్లను నడి బజార్‌లో ఉరి తీయాల్నా.. వంద మీటర్ల గోతి తీసి పాతి పెట్టాల్నా మీరే నిర్ణయించాలి.. అయినా, మా ప్రభుత్వాన్ని ఎందుకు కూలగొట్టాలి? మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినందుకా? లేక రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచినందుకా? 40లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండ్ ఇస్తున్నందుకా? ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నందుకా?”

వివరాలు 2లో..

# మంగళగిరి రూపురేఖలు మార్చడానికే వచ్చా

మంగళగిరి నియోజకవర్గంలో జోరుగా లోకేశ్ ప్రచారం

దుగ్గిరాల మండలంలో కాంటినెంటల్ కాఫీ పరిశ్రమ ప్రతినిధులతో భేటీ

కార్మికులను ఉద్దేశించి ప్రసంగించిన లోకేశ్



సీకే న్యూస్ హైదరాబాద్ :ఉద్యోగాలు, ఉపాధి కోసం ఇంకెన్నాళ్లు పక్క రాష్ట్రాలకు వెళ్లి బతుకుతాం...? మన రాష్ట్రంలోనే పరిశ్రమలు ఏర్పాటు చేసి మన బిడ్డలకు స్థానికంగానే పెద్ద ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం అంటూ నారా లోకేశ్ యువతకు భరోసానిచ్చే ప్రయత్నం చేశారు. నారా లోకేశ్ ఇవాళ దుగ్గిరాల మండలం మంచికలపూడిలోని కాంటినెంటల్ కాఫీ పరిశ్రమ ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

వివరాలు 2లో..

# అలా చేయకపోతే రాజీనామా చేస్తావా?

## సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్

- ఆగస్ట్ 15లోగా రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేయాలని సవాల్
- రైతుబంధు పూర్తిగా వేయలేదుకానీ, రుణమాఫీ చేస్తానని చెబుతున్నారని ఎద్దేవా
- కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు 100 కారణాలు ఉన్నాయన్న హరీశ్ రావు



వివరాలు 2లో..

# ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో చుక్కెదురు



- ప్రతిరోజు వైద్యుడిని సంప్రదించేందుకు పిటిషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్
- కేజ్రీవాల్ పిటిషన్‌ను తిరస్కరించిన రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు
- అవసరమైతే ఎయిమ్స్ నిపుణులతో మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశాలు

వివరాలు 2లో..



# అవినీతి పార్టీకి ఓట్లు వేయొద్దు

- దోపిడీ దొంగలకు బుద్ధి చెప్పండి
- కలెక్షన్ కింగ్‌లుగా వైసీపీ ఎమ్మెల్యేలు
- దోచుకుతిన్నారని సీట్లు మార్చేశారు
- వెలిగొండకు తట్టెడు మట్టి పోశారా?
- ప్రాజెక్టులకు గేట్లు బిగించలేని వ్యక్తి
- వైఎస్‌కు వారసుడెలా అవుతాడు?
- ఏటా ఇస్తామన్న జాబ్ కేలెండర్ ఏదీ?
- జగన్‌పై చెల్లి షర్మిల మండిపాటు

వివరాలు 2లో..

# కవితకు మరోసారి షాక్..

## బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా!



- సీబీఐ అరెస్టుపై కవిత వేసిన బెయిల్ పిటిషన్‌పై తీర్పు మే 2కు వాయిదా
- ఈడీ అరెస్టుపై ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై కొనసాగుతున్న విచారణ
- సీబీఐ కేసులో తీర్పును రిజర్వ్ చేసిన రౌస్ అవెన్యూ కోర్టు.. ఈడీ కేసులో ఎలాంటి తీర్పు వస్తుందోనని ఉత్కంఠ

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : సీబీఐ అరెస్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వేసిన బెయిల్ పిటిషన్‌పై తీర్పును రౌస్ అవెన్యూ కోర్టు మే 2కు వాయిదా వేసింది. ఈడీ అరెస్టులో ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ కొనసాగుతోంది. సీబీఐ కేసులో తీర్పును రిజర్వ్ చేసిన న్యాయస్థానం.. ఈడీ కేసులో ఎలాంటి తీర్పు

# అవినీతి పార్టీకి ఓట్లు వేయొద్దు

అవినీతి పార్టీకి ఓట్లు వేయవద్దని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోరారు. సిద్ధం అని వస్తున్న దోపిడీ దొంగలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం, చీమకుర్తి, బాపట్ల జిల్లా అద్దంకిలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో ఆమె ప్రసంగించారు. ఐదేళ్లలో ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా సిద్ధం అని ఎక్కడకు బయలుదేరారని వైసీపీ నేతలను నిలదీశారు. "చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయలేదని, ఆయనకు సిగ్గుండాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిన మీరు... అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేశారు? ఈ ఐదేళ్లలో తట్టెడు మట్టి పోశారా? వైఎసఆర్ శంకుస్థాపన చేసి 60శాతం పూర్తిచేసిన వెలిగొండను పూర్తిచేయకుండాఇన్నాళ్లు గాడిదలు కాశారా? వైఎస్ వారసులమని చెప్పుకోవడానికి సిగ్గులేదా? తాగునీరు, సాగునీరు లేక ప్రకాశం జిల్లాలో ప్రజలు అల్లాడుతున్నారు. ఉపాధి కోసం పేదలు, రైతులు వలసలు వెళ్తున్నారు. ఏటా జనవరిలో ఇస్తామన్న జాబ్ కేలెండర్ ఏమైంది?" అని ముఖ్యమంత్రిని షర్మిల ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదాకు బదులుగా స్పెషల్ స్టేటస్ బ్రాండ్ తెచ్చారని మండిపడ్డారు. రూ.8లక్షల కోట్లు అప్పు చేయడమే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమా అని ఎద్దేవా చేశారు. 'ఎర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే బాగా సంపాదించాడటగా... అన్ని కమీషన్లు ఈయనకేనట కదా... ఈయన మంచోడు అయితే ఇక్కడనుంచి ఎందుకు మార్చారు?' అని ప్రశ్నించారు. ఇలాంటి చెత్త పార్టీలకు, ఓట్లు వేయడం అవసరమా? అని ప్రజలను షర్మిల ప్రశ్నించారు.

**డబ్బులిస్తే తీసుకోండి.. అవి మీవే...**

'రాష్ట్రంలో మైన్, వైన్, ల్యాండ్, శాండ్ మాఫియా నడుస్తోంది. ఇష్టారాజ్యంగా దోచుకుతిన్నారని ఎమ్మెల్యేలను మార్చేశారు. ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే కలెక్షన్ కింగ్.. క్వారీల నుంచి కమీషన్లు వసూలు చేయటంలో వసూలు రాజా. దోచుకుతిన్నాడని ఆయనకు సీటు ఇవ్వలేదట. అయినా వైసీపీకి ఓటు వేస్తారా? దోచుకున్న డబ్బుతో ఓట్లు కొనటానికి వస్తారు. వాళ్లు ఇచ్చే డబ్బులు తీసుకోండి. అవి మీ డబ్బులే... కానీ పవిత్రమైన ఓటును మాత్రం ఆలోచించి వేయండి' అని ఓటర్లకు షర్మిల విజ్ఞప్తి చేశారు. 'అంబటి రాంబాబు అంట.. గెలిస్తే మొత్తం ఎంపీలను బీజేపీకి ఇస్తాడట. ఇదీ వైసీపీ, బీజేపీ మధ్య ఉన్న దోస్తీ. లక్ష ఎకరాలకు సాగునీరు, ఒంగోలుకు తాగునీరిచ్చే గుండ్లకమ్మను వైఎసఆర్ పూర్తిచేస్తే ఆ ప్రాజెక్టు గేట్లు విరిగిపోయి రెండేళ్లయినా పట్టించుకోని జగనన్న... వైఎసకు వారసుడు ఎలా అవుతాడు?' అని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఈ ఐదేళ్లలో జగన్ పెద్దపెద్ద కోటలు కట్టుకున్నారు.. మంత్రులు, ఎమ్మెల్యేలకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు.. ఇక సామాన్య ప్రజలను ఆయనేం కలుస్తారు' అని అన్నారు. ప్రత్యేక హెూదా ఇచ్చి ఉంటే రాష్ట్ర భవిష్యత్ మారిపోయేదని, వేలసంఖ్యలో ఉద్యోగాలు వచ్చేవని చెప్పారు. చిన్నాన్నను చంపిన హంతకులకు జగన్ టికెట్ ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2లక్షల రుణమాఫీ, ఏడాదికి ఇంటికి రూ.లక్ష, పదేళ్ల పాటు ప్రత్యేక హెూదా ఇస్తామని షర్మిల హామీ ఇచ్చారు.

# మోదీకి ఓటమి భయం

- మొదటి పేజి తరువాయి

అని ప్రశ్నించారు. తమ పథకాలను చూసి మోదీ, కేసీఆర్ కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. వంద రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చిన తమ సర్కారును పడగొడితే నిరుద్యోగులు చూస్తూ ఊరుకుంటారా!? అని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజాపాలన మొదలైందని, ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఐదింటిని అమలు చేశామని గుర్తు చేశారు. బాసర సరస్వతీ దేవి సాక్షిగా.. వచ్చే పంద్రాగస్టులోగా 2లక్షల రుణమాఫీ చేసే బాధ్యత తనదని అన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొంటామని, క్వింటాల్‌కు రూ.500బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. వారు కోరుకుంటున్నట్లు రాష్ట్రంలో కాంగ్రెసను ఓడగొడితే పథకాలన్నీ ఆగిపోయే ప్రమాదం ఉందని అన్నారు.

**వరి వేస్తే ఉరేనన్న చరిత్ర కేసీఆర్‌ది..**

వరి వేస్తే ఉరే అని చెప్పిన చరిత్ర కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందుకే ఆయనను శాసనసభ ఎన్నికల్లో రాజకీయంగా ప్రజలు గోతి తీసి పాతిపెట్టారన్నారు. నిజామాబాద్ రైతులను మోసం చేస్తే శాశ్వతంగా రాజకీయ సమాధి చేస్తారని ఇక్కడి రైతులు నిరూపించారన్నారు. చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తానని చెప్పి మాట తప్పిన కవితను 2019 ఎన్నికల్లో రాజకీయ సమాధి చేశారని గుర్తు చేశారు. ఇక, ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకువస్తానని హామీ ఇచ్చి గెలిచిన అర్వింద్.. ఆ తర్వాత పట్టించుకోలేదన్నారు. గత అక్టోబరులో పసుపు బోర్డుపై మోదీ ప్రకటన చేశారే కానీ, ఆ జీవోలో ఎక్కడ పెడతారో స్పష్టం చేయలేదన్నారు. స్పైసెస్ బోర్డును పసుపు బోర్డు అని నమ్మించే ప్రయత్నం చేస్తున్న అర్వింద్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. బండిని, గుండును ఇక్కడి ప్రజలు నమ్మబోరని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు సెప్టెంబర్ 17లోగా మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

**ఆదిలాబాద్‌కు వర్సిటీ మంజూరు చేస్తా**

ఎవరెన్ని కుట్రలు చేసినా దేశంలో వచ్చేది ఇండియా కూటమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపిస్తే పార్టీ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీని ఒప్పించి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి పదవి ఇప్పించే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టును నిర్మిస్తామని, కేసీఆర్ హయాంలో తొలగించిన అంబేద్కర్ పేరునే మళ్లీ ప్రాజెక్టుకు పెడతామని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీని మంజూరు చేస్తామన్నారు. మోదీ, కేడీ కలిసి సీసీఐ సిమెంట్ పరిశ్రమను మూసేశారని, ఆ ఫ్యాక్టరీని తెరిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. కుప్టి ప్రాజెక్టును పూర్తి చేసి, బోథ్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. కడెం ప్రాజెక్టుకు మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. బీసీలకు దామాష ప్రకారం నిధులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, ట్రిపుల్ ఐటీ, ఐటీఐఆర్ కారిడార్ వంటివి ఇవ్వకుండా మోసం చేసిన మోదీ.. సంకుచిత స్వభావంతో నిధులన్నీ గుజరాత్‌కే తరలిస్తున్నారని విమర్శించారు. మోదీకి ఓటేసినా, కేసీఆర్‌కు ఓటేసినా ఒక్కటేనని, వారిద్దరూ తోడుదొంగలని విమర్శించారు. తోడు దొంగల్లో ఒకరిని డిసెంబరు 7న బండకేసి కొట్టారని, రెండో దొంగను వచ్చే నెలలో గోడకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ బరిలో ఉన్న ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు.

**మల్కాజిగిరి ప్రజలను మరిచిపోను**

కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. మల్కాజిగిరి ప్రజలు తనను అక్కున చేర్చుకున్నారని, వారిని ఎప్పటికీ మరచిపోనని రేవంత్ అన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో మల్కాజ్‌గిరి పరిధిలోని సమస్యలపై పోరాడనన్నారు. కానీ, బీఆర్ఎస్ పెద్దలు కుట్ర చేసి అభివృద్ధికి అడ్డుపడ్డారని ఆరోపించారు. ఇక్కడ సునీతారెడ్డిని గెలిపించుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. టీఆర్ఎసతో బీజేపీకి రహస్య ఒప్పందం ఉన్నందునే కేసీఆర్ అవినీతి, ఫోన్ ట్యాపింగ్‌పై ఈటల మాట్లాడడం లేదని విమర్శించారు. మోదీ ఇచ్చిన హామీలపై బహిరంగ చర్చకు సిద్ధమా..? ఈటల సిద్ధమైతే మైనంపల్లిని పంపిస్తానని సవాల్ విసిరారు. కోకాపేట్‌లా మల్కాజ్‌గిరిని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

**నామినేషన్లకు హాజరు కాని రేవంత్‌రెడ్డి**

ఆదిలాబాద్/ నిజామాబాద్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్, నిజామాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు కార్యక్రమాలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కాలేదు. ఆదిలాబాద్‌లో ఆత్రం సుగుణ నామినేషన్‌కు సీఎం హాజరు కావాల్సి ఉన్నా.. పర్యటన రెండు గంటల పాటు ఆలస్యం కావడంతో బహిరంగ సభలో పాల్గొని వెనుదిరిగారు. దీంతో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు తదితరులతో కలిసి ఆత్రం సుగుణ నామినేషన్‌ను దాఖలు చేశారు. నిజామాబాద్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డితో కలిసి రేవంత్‌రెడ్డి వెళ్లినా.. సమయం మించిపోవడంతో జిల్లా కలెక్టరేట్ గేటు వద్ద నుంచీ వెనుదిరిగి వచ్చి జనజాతర సభలో పాల్గొన్నారు. కాగా, జీవన్‌రెడ్డి.. మంగళవారం నామినేషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

**నేడు 2 జిల్లాల్లో సీఎం పర్యటన**

ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం పర్యటించనున్నారు. నారాయణపేట జిల్లా మద్దూర్‌లో ఉదయం 11 గంటలకు జరిగే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్నారు. ఆ తర్వాత తిమ్మారెడ్డిపల్లిలో బావోజీ బ్రహ్మోత్సవాలకు హాజరవుతారు. కాగా, నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినేపల్లిలో జనజాతర సభ నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మల్లు రవి నామినేషన్ కార్యక్రమానికి సీఎం హాజరుకానున్నారు.

**అనుమతి లేకుండా డ్రోన్ ఎగరవేసిన ముగ్గురిపై కేసు**

**మూడుచింతలపల్లి:** సీఎం సభ సందర్భంగా అనుమతులు లేకుండా డ్రోన్‌ను ఎగురవేసిన ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా తూంకుంట మునిసిపాలిటీ అంతాయిపల్లిలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సభ జరుగుతుండగా కొందరు డ్రోన్‌ను ఎగురవేశారు. దీన్ని గమనించిన పోలీసులు వెంటనే అప్రమత్తమై, డ్రోన్‌ను ఆపరేట్ చేస్తున్న ఎండీ ఇద్రీస్, గణేషరెడ్డి, అక్షయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనుమతిలేకుండా డ్రోన్ కెమెరాను వాడటంతోపాటు డ్రోన్‌వల్ల వీఐపీకి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందు వల్ల వారిపై కేసు నమోదు చేశారు.

# మంగళగిరి రూపురేఖలు మార్చడానికే వచ్చా

- మొదటి పేజి తరువాయి

అనంతరం అక్కడి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ... పరిశ్రమల ఏర్పాటు విషయంలో మెరుగైన పాలసీ తీసుకువస్తామని చెప్పారు.

"ఒక్క పరిశ్రమ వస్తే అనుబంధంగా అనేక పరిశ్రమలు వస్తాయి. అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకువస్తే.. దానికి అనుబంధంగా వందలాది పరిశ్రమలు వచ్చాయి. దీంతో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. నేడు ఒక్క కియా పరిశ్రమ వల్లే అనంతపురం ప్రజల తలసరి ఆదాయం రూ.30 వేలు పెరిగింది. పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ఏర్పాటు చేస్తాం.

మంగళగిరిలో లక్ష మందికి ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం. అందుకు అనుగుణంగా పనిచేస్తాం. పరిశ్రమల ఏర్పాటు ద్వారానే పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఇందుకోసం రెడ్ కార్పెట్ వేసి ఆయా పరిశ్రమలను ఆహ్వానించాలి. దుగ్గిరాలకు కాంటినెంటల్ కాఫీ పరిశ్రమ వచ్చి 30 సంవత్సరాలు దాటింది. ఆ తర్వాత ఈ ప్రాంతానికి ఒక్క పరిశ్రమ రాలేదు. ఇప్పుడు మన పిల్లల భవిష్యత్ కోసం రాష్ట్రానికి పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉంది. మంగళగిరి రూపురేఖలు మార్చడానికే నేను వచ్చా.

జగన్ అమరావతి పనులు కొనసాగించి ఉంటే, యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి ఉండేవి. ఆనాడు హైదరాబాద్ లో చంద్రబాబునాయుడు హైటెక్ సిటీ నిర్మించినప్పుడు... "కంప్యూటర్లు అన్నం పెడతాయా?" అని హేళన చేశారు. నేడు 15 లక్షల మంది ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే అమరావతిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది.

అదేవిధంగా గ్రామాల్లో సమస్యలను కూడా పరిష్కరించాలి. ఆయా గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పన్నుల భారంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవరు మన రాష్ట్రాన్ని, మన అసెంబ్లీ నియోజకవర్గాన్ని, మన పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారో ఆలోచించి రాబోయే ఎన్నికల్లో ఓటు వేయండి" అని లోకేశ్ పిలుపునిచ్చారు.

మంగళగిరిలో తనను గెలిపించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. రానున్న 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది తమ సంకల్పం అని లోకేశ్ వెల్లడించారు. ఈ క్రమంలో కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ కూడా సంస్థను విస్తరించి, అదనపు ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని లోకేశ్ కోరారు.

కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఎక్కువ ఉద్యోగాలిచ్చే సంస్థలకు ప్రోత్సాహకాలు, అవసరమైన అన్ని సహాయ, సహకారాలు రాబోయే ప్రజాప్రభుత్వంలో తాము అందిస్తామని లోకేశ్ చెప్పారు.

## అలా చేయకపోతే రాజీనామా చేస్తావా?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సవాల్ విసిరారు. అగస్ట్ 15లోగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని చెబుతున్నారని... ఆ లోగా చేయకుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తావా? అని సవాల్ చేశారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ... అగస్ట్ లోగా రూ.39వేల కోట్ల రుణమాఫీ
చేస్తానని ముఖ్యమంత్రి చెబుతున్నారన్నారు. ఇప్పటి వరకు రైతుబంధు పూర్తిగా వేయలేదు కానీ... రుణమాఫీ చేస్తానని చెబుతున్నారని ఎద్దేవా చేశారు.

లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని... కానీ వారిని ఓడించేందుకు 100 కారణాలు చూపిస్తామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు ఓడించకుండా ఏం చేస్తారు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే మోసం, నమ్మకద్రోహం అని విమర్శించారు. రేవంత్ రెడ్డి సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరిచ్చిన గ్యారెంటీలే మీకు భస్మాసురహస్తం అవుతాయని హెచ్చరించారు. కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలు అని ఎద్దేవా చేశారు.

నాలుగున్నర నెలల్లోనే ఏదేదో చేసినట్టు ఓటేయకపోతే పథకాలు బంద్ అవుతాయని ముఖ్యమంత్రి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయన్నారు. కాంగ్రెస్ అంటే కరవు, కరెంట్ కోతలు, మంచినీళ్ల కష్టాలు, అవినీతి అని విమర్శించారు. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హెూదా దక్కలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తమని కలవడం లేదని మీ పార్టీ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు, వీహెచ్‌లే అంటున్నారన్నారు. మెడలో పేగులు వేసుకుంటా... మానవ బాంబునై పేలుతా... డ్రాయర్ ఊడగొడుతా.. ముఖ్యమంత్రి ఇలాగేనా మాట్లాడేది? అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి హెలిప్యాడ్ ప్రాంతంలో డ్రోన్ కలకలం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలిప్యాడ్ ప్రాంతంలో డ్రోన్ కలకలం చెలరేగింది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఈ రోజు ఆదిలాబాద్, నిజామాబాద్, మల్కాజ్‌గిరి లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో బహిరంగ సభల్లో పాల్గొన్నారు. సాయంత్రం మల్కాజ్‌గిరి సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సమయంలో శామీర్‌పేటలో ఆయన హెలిప్యాడ్ ప్రాంతంలో డ్రోన్ కలకలం చెలరేగింది. ఓ వ్యక్తి డ్రోన్‌ను ఎగురవేశాడు. హెలిప్యాడ్ వద్ద డ్రోన్‌ను ఎగరవేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో చుక్కెదురు

ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో చుక్కెదురైంది. మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. తనకు తన భార్య సునీతా కేజ్రీవాల్ సమక్షంలో ప్రతిరోజు 15 నిమిషాల పాటు తన వైద్యుడిని సంప్రదించేందుకు అనుమతించాలని, డాక్టర్ కన్సల్టేషన్‌తో ఇన్సులిన్ తీసుకుంటానని కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది.

జైల్లో ఉన్న వారందరికీ ఒకే నిబంధన వర్తిస్తుందని... జైలు డాక్టర్లు అవసరమైన వైద్యం అందిస్తారని పిటిషన్‌ను విచారించిన కోర్టు తెలిపింది. అదే సమయంలో అవసరమైతే ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (%ూ××మీ%) నిపుణులతో కలిపి ఓ మెడికల్ బోర్డును ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని తీహార్ జైలు అధికారులను ఆదేశించింది. ఈ మేరకు రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు జడ్జి కావేరి బవేజా ఆదేశాలు జారీ చేశారు.

## కవితకు మరోసారి షాక్.. బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా!

- మొదటి పేజి తరువాయి

ఇస్తుందోనని ఉత్కంఠ నెలకొంది. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితను ఈడీ మార్చి 15న అదుపులోకి తీసుకోగా, సీబీఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆమె రెండు బెయిల్ పిటిషన్లు వేశారు. ప్రస్తుతం ఆమె 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలులో ఉన్నారు.

## హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవీలతను హగ్ చేసుకున్న మహిళా ఏఎస్సై... సస్పెన్షన్

- బీజేపీ అభ్యర్థి మాధవీలతకు షేక్ హ్యాండ్... హగ్ ఇచ్చిన సైదాబాద్ ఏఎస్సై ఉమాదేవి
- నెట్టింట వైరల్‌గా మారిన వీడియో
- ఏఎస్సైని సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు



ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతను ఆలింగనం చేసుకున్నందుకు సైదాబాద్ అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఉమాదేవి సస్పెండ్ అయ్యారు. మాధవీలత తన నియోజకవర్గం పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో సైదాబాద్‌లో ఈ ఘటన జరిగింది.

ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో పోలీసు శాఖ చర్యలు తీసుకుంది. ఉమాదేవిని సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. వీడియోలో ఉన్నదాని ప్రకారం, ఏఎస్సై మాధవీలతకు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆ తర్వాత హగ్ చేసుకున్నారు.

## ఆరోగ్యానికి మేలు చేసే ఫ్రెష్ వెజిటేబుల్ జ్యూస్....



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 22: ఆలేరు పట్టణ కేంద్రం ప్రాథమిక పాఠశాల సమీపంలో బొద్దుల రమేష్ ఆదివారం రోజు ఫ్రెష్ వెజిటేబుల్ జ్యూస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే నేటి కాలంలో పౌష్టికమైన కూరగాయల నుండి వచ్చే జ్యూస్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ ఫ్రెష్ జ్యూస్ సరసమైన ధరలలో ప్రజలకు అందించే ఉద్దేశంతోనే ఈ జ్యూస్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు..ఈ జ్యూస్ సెంటర్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## గురుకులంలో 50సీట్లు సాధించిన సాయి ఎక్సలెంట్ విద్యార్థులు


- అభినందించిన మాజీ ఎంఇఓ మద్దిశెట్టి వెంకటేశ్వరరావు



సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాథిరాం నాయక్:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం జూలూరుపాడు :
మండల కేంద్రము నందు 5వ తరగతి ప్రవేశం కొరకు గురుకుల పరీక్షలలో అత్యధిక సీట్లు సాధించిన 50 మంది సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులను అభినందించిన మాజీ ఏం ఈ ఓ మద్దిశెట్టి వెంకటేశ్వర రావు గారు, జూలూరూపాడు మండల కేంద్రం పరిధిలోని సాయి ఎక్సలెంట్ విద్యాలయం నందు ఫిబ్రవరి 11న గురుకుల ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది. ఈ ఎంట్రెన్స్ పరీక్ష నందు 50 మంది విద్యార్థులు సీట్లు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలూరుపాడు మండల కేంద్రం నందు సాయి ఎక్సలెంట్ విద్యాలయం ప్రతి సంవత్సరం నవోదయ, గురుకులంలో సాయి ఎక్సలెంట్ విద్యాలయం సీట్లు సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. సీట్లు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు అందరూ హాస్టల్ లో చేరి మీ బంగారు భవిష్యత్ కు పునాదులు వేసుకొని బాగా చదివి భావి భారతదేశానికి రేపటిపౌరులుగా నిలబడి మంచి ఉన్నత స్థానాలకు వెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్ శారద దేవి మాట్లాడుతూ మా సంస్థ నందు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శిక్షణ తో పాటు గ్రామ స్థాయిలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అనేక కాంపిటీటివ్ ఎగ్జామ్ లో సీట్లు సాధించి జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు ఇచ్చిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లి దండ్రులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ 2024-25 విద్య సంవత్సరానికి గాను సిబిఎస్ఇ మరియు కేరళ టీచర్స్ చే విద్యా బోధన సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్లు హుస్సేన్, శివ కుమారి నరసింహారావు భద్రం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయలు సత్యవతి, నబీన సరిత దుర్గ భవాని అనిత సింధూ మోహన్ మణిదీప్, శాంతమ్మ , భారతమ్మ, కృష్ణయ్య లు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే.....

- పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ముమ్మర ప్రచార నిర్వహిస్తున్న మాజీ గ్రంథాల చైర్మన్ భోగల శ్రీనివాసరెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,
మాజీ గ్రంధాల చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ భద్రాచల నియోజకవర్గంలో ప్రచారణ నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరటం ఖాయమని, గతంలో ఉన్నటువంటి పాలకుల అసమర్థత వల్ల అభివృద్ధి కుంటుపడిందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగల సమర్థుడు బలరాం నాయక్ నని ప్రజలు నేను గెలిపించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నారని ఆయన మాట్లాడారు ఈ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసి మల్ల రాము, కాంగ్రెస్ నాయకులు అన్నెం రామిరెడ్డి, మహిళ కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి..

- జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 22:ధాన్యం కొనుగొళ్లలో వేగం పెంచాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ అధికారులను, మిల్లర్లను ఆదేశించారు.సోమవారం నాడు తన ఛాంబర్లో ఆయన అధికారులు, మిల్లర్లతో సమావేశమై రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని, హమాలీలను పెంచుకోవాలని, రవాణా సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. వర్షాల వలన ధాన్యం తడిసిపోకుండా చర్యలు తీసుకోవాలని,అవసరమైన మేరకు టార్పాలిన్స్ సరఫరా చేయాలని,ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేసి రైతులకు సకాలంలో వారి ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని తెలిపారు. మిల్లులలో హమాలీలను ఎక్కువ సంఖ్యలో నియమించుకొని ధాన్యాన్ని వెంట వెంటనే అన్ లోడ్ చేయించాలని, ట్రక్ షీట్లను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని మిల్లర్లను ఆదేశించారు.ఇప్పటి వరకు 3801 మంది రైతుల నుండి 49,543 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తినట్లయితే జిల్లా పౌర సరఫరాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 7995120554 కు ఫిర్యాదులు చేయవచ్చునని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు.సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణ, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, జిల్లా మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు మార్త వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కోట మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కష్టాలెన్ని ఎదురైనా భరిస్తాం సింగరేణి తల్లిని కాపాడుకుంటాం.



- పీకే ఓసి లో ప్రైవేటు వాహన డ్రైవర్ల నియామక యోచన ఉపసంహరించుకోవాలి సామూహిక నిరసన తెలిపిన ఆపరేటర్లు.
- అధికారులకు వినతి పత్రాలు అందజేత

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22, ప్రశాంతతకు మారుపేరైన మణుగూరు లో ప్రైవేటు వాహన డ్రైవర్ల నియామక ఏరియా యాజమాన్యం ప్రతిపాదన ఓసి గనులలో ఒక్కసారిగా మంటలు లేపాయి, ఆపరేటర్లు యాజమాన్యం ప్రతిపాదనకు వ్యతిరేకంగా గళం విప్పారు రాజకీయాలకతీతంగా అందరూ ఒక తాటిపై నిలిచారు, వివరాల్లోకి వెళితే పీకే ఓసీలో ప్రైవేటు వెహికల్ డ్రైవర్ల నియామక ప్రతిపాదన విరమించుకోవాలని సోమవారం ఉదయం పీకే ఓసి సెక్షన్-2 లో ఆపరేటర్లు సామూహిక నిరసన తెలిపారు, అనంతరం పీకే ఓసి అధికారులు ప్రాజెక్ట్ మేనేజర్ దండమూడి రాంబాబు, గని మేనేజర్ కె సురేష్ కుమార్, సీనియర్ పిఓ ఎండి మదార్ సాహెబ్ లకు వినతి పత్రాలు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడారు, పీకే ఓసి లో ఆపరేటర్ల తో పాటు ఓసి గనుల ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషించే భారీ యంత్రాలు నడిపేందుకు పొరుగు సేవలు అనగా ప్రైవేటు (ఈపి ఆపరేటర్లకు పోటీగా) కాంట్రాక్ట్ వాహన డ్రైవర్లు వస్తున్నారని దీనికై ప్రతిపాదనలు దాదాపు సిద్ధమయ్యాయని, సింగరేణి సిఎండి ఎన్ బలరాం గారు సంతకం పెట్టిన మరుక్షణం పీకే ఓసీలో అమలుకు సిద్ధమని గత యాజమాన్య ప్రైవేటీకరణ విజయాల అనుభవంతో మణుగూరు పీకే ఓసి లోనే ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని దీని కార్యాచరణకు శ్రీకారం కూడా చుట్టారనీ ప్రచారంతో పాటు వివిధ పత్రికల్లో కూడా వార్తలు వస్తున్నాయన్నారు, ఏరియా జిఎం దుర్గం రామచందర్ గారు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారన్నారు, గత సంవత్సరం 70 మిలియన్ టన్నుల వార్షిక నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ఈ పీ ఆపరేటర్ల పాత్ర యాజమాన్యానికి తెలియంది కాదని ఈ లక్ష్య సాధనలో యాజమాన్యం విజ్ఞప్తి మేరకు ఆపరేటర్లకు ఇబ్బంది అయినప్పటికీ రాత్రి బదిలీల లో సైతం లంచ్ కంటిన్యూ చేసి బొగ్గు మరియు మట్టి (ఓబీ) వెలికితీత లో మా శక్తి మేరకు సహకారం అందించాం అన్నారు, ప్రతి సంవత్సరం ..కాలం సహకరించకపోయినా శక్తికి మించి ఆపరేటర్లు డ్రైవర్లుగా సహకరిస్తూనే ఉన్నాం అన్నారు, ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తూనే ఉన్నా ము అయినా ప్రైవేటు డ్రైవర్ల నియామక ఆలోచన ఎందుకు చేస్తున్నారో ఈ సింగరేణి భవిత ప్రయాణం ఎటువైపో మాకు అర్థం కావడం లేదని వారు వాపోయారు,ఆపరేటర్ల కొరతకు ప్రైవేటు డ్రైవర్ల నియామకం ఎంత మాత్రం పరిష్కారం కాదని వారు అభిప్రాయపడ్డారు, ఎంతోమంది నూతన ఉద్యోగులు సంస్థలో నియామక పత్రాలు అందుకుంటున్నారని మరింతమంది సిద్ధంగా ఉన్నారని, శిక్షణ పొందుతున్న ఆపరేటర్ల తో పాటు ఇంకా అవసరం అనుకుంటే అంతర్గత నియామకాల ద్వారా డ్రైవింగ్ ఆపరేటింగ్ లో శిక్షణ ఇచ్చి సమస్య పరిష్కరించు కోవాలే గాని ప్రతి సమస్యకు ప్రైవేటీకరణ పరిష్కారం కాదని అన్నారు, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఆపరేటర్ల అభ్యర్థనను మన్నించి ప్రైవేటు వాహన డ్రైవర్ల నియామకం ప్రతిపాదిత యోచన విరమించు కోవాలని డిమాండ్ చేశారు , ఆపరేటర్ల విజ్ఞప్తిని నిర్లక్ష్యం చేసి ఎవరు చెప్పినా వింటాం కానీ మా బుర్రలో ఉన్నది మాత్రమే చేస్తాం అన్న పద్ధతిలో అధికారులు వ్యవహరిస్తే సింగరేణి తల్లిని కాపాడు కోవడం కోసం కార్మిక సంఘాలతో కలిసి ఆందోళనలు కూడా తప్పవని కూడా వారు యాజమాన్యాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు మేకల ఈశ్వర్, వత్సవాయి కృష్ణంరాజు, ఎస్ గట్టయ్య, కోడి రెక్కల శ్రీనివాస్,మహి వికేందర్, గూగులోత్ దశరథ్, జానకి ప్రసాద్, ఎస్ కుమారస్వామి, బర్ల గోపి, జాన్ అబ్రహం, ఈ యాకయ్య, ఎం చేరాలు, దరిశా రమేష్,రవి,హనుమాన్ బాబు నయిమత్ హుస్సేన్, మాదాసి శ్రీనివాస్, సర్వేష్ , యు శ్రీనివాస్, ఎల్ సతీష్, సిహెచ్ సతీష్ ,గిరీష్ రెడ్డి, లెనిన్, ఐ సత్యనారాయణ, చింతల శ్రీను, కోడి రాంబాబు, భూక్య రమేష్ ,వేణు యాదవ్, తదితరులు రాజకీయాలకతీతంగా పెద్ద ఎత్తున ఆపరేటర్లు పాల్గొన్నారు,

## శ్రామిక రాజ్య స్థాపనకై పోరాడుదాం

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ

సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గంబాదావత్ హాథిరాం నాయక్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మహోపాధ్యాయుడు .
కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు శ్రామిక రాజ్య స్థాపనకై పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జాటోత్ కృష్ణ పిలుపునిచ్చారు.
కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి
%జూ× (మీా%) 55 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా %జూ× (మీా%) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుండ్లరేవు గ్రామంలో పార్టీ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు నాయకులు మల్కం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.అనంతరం పార్టీ మండల కార్యదర్శి బానోతు ధర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో %జూ× (మీా%) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జాటోత్ కృష్ణ మాట్లాడుతూ రష్యా విప్లవ నాయకుడు, కమ్యూనిస్ట్ రాజకీయ వేత్త, రష్యన్ దేశానికి మొదటి కమ్యూనిస్టు అధినేత చరిత్ర గతిని మార్చి,శ్రమజీవుల రాజ్యం సోషలిజం స్థాపనకై తన జీవితాంతం కృషి చేసిన లెనిన్ పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం అణగారిన ప్రజలు పోరాటాలలో ముందుండాలని జాటోత్ కృష్ణ పిలుపునిచ్చారు. భారతదేశంలో రివిజనిస్టు, నయా రివిజనిస్టు విధానాలకు వ్యతిరేకంగా విప్లవ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో 1969 ఏప్రిల్ 22 న లెనిన్ పుట్టినరోజున సిపిఐ ఎంఎల్ పార్టీని దేశంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన విధానంతో, నూతన ప్రజాస్వామ్యక విప్లవ విజయవంత లక్ష్యంగా,దోపిడికి గురవుతున్న పీడిత వర్గాలు తమ పోరాటం కొనసాగించాలని ఆయన కోరారు.
నేడు దేశంలో మోడీ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ భావజాలంతో బ్రాహ్మణ మనువాదంతో అనగారిన వర్గాలపై దాడులు చేస్తూ దుర్మార్గ కరమైన వైఖరిని అవలంబిస్తున్నారని ఆయన విమర్శించారు. బిజెపి పాలనలో కార్పొరేట్లకు అనుకూలంగా ప్రధానమంత్రి మోడీ విధానాలు ఉన్నాయని అన్నారు. అదాని అంబానీలకు కొమ్ము కాస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ కూటమిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని,
మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని కృష్ణ కోరారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) డివిజన్ నాయకులు ఏదులాపురం గోపాలరావు, మండల నాయకులు మల్కం వెంకటేశ్వర్లు , నరసింహారావు,తాటి రోహిణి, తెళ్ళం పాపారావు, దొడ్డ ఉదయ్ కుమార్, కోరంపల్లి రమణ, వర్ష సావిత్రి, వరుస సైదా, ఊకే నరసమ్మ, ముక్తి లక్ష్మి, వరుస రామకృష్ణ, దొడ్డ వెన్నెల,ఎట్టి సత్యవతి,తదితరులు పాల్గొన్నారు




## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

- పార్లమెంట్ ఎన్నికల్లో కలిసికట్టుగా సత్తా చాటుదాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య..




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరయ్య గారి ఆహ్వానం మేరకు పాల్వంచ బిఆర్ఎస్ నాయకులు కిలారు నాగేశ్వరరావు కనగాల బాలకృష్ణ తదితరులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారి క్యాంపు కార్యాలయంలో పొదెం వీరయ్య ని కలిసి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే దిశగా మనందరం ప్రయత్నం చేద్దామని దానికి మీరు మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు స్పందించిన కిలారు నాగేశ్వరరావు మీతో కలిసి ప్రయాణం చేయడం చాలా సంతోషకరమైన విషయమని సోమవారం నుండి మీతో కలిసి ప్రయాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని మహబూబాబాద్ మరియు ఖమ్మం నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం మనందరం కలిసి కట్టుగా ప్రయాణం చేద్దామని రాబోయే రోజుల్లో భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడానికి మన వంతు కృషి చేద్దామని ఈ రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించడాని కి మనందరం ముందుకు సాగుదామని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంఘాలను వివిధ సంఘాల నాయకులను కలుపుకొని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దానికోసం కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కనకాల బాలకృష్ణ. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరియాల రవికుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు సీనియర్ నాయకులు ఎస్ కే రసూల్, తమ్మిళ్ల వెంకటేశ్వరరావు, రైతు నరసింహారావు మహిళా కాంగ్రెస్ నాయకురాలు సరిత కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి సంభ శివరావు వరుణ్ బసవరాజు శీను పసిమా హాసీమ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోండి.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.తెలంగాణ మైనారిటీ గురుకుల స్కూల్ మరియు జూనియర్ కళాశాల సత్తుపల్లి బాలుర-1 గుడిపాడు రోడ్డు సత్తుపల్లి నందు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న నాన్ మైనారిటీ విద్యార్థులకు ఈ నెల 24 వ తేదీ ఉదయం 11 గంటలకు లక్కీ డ్రా నిర్వహిచబడును ఈ లక్కీ డిప్ లో రిజర్వేషన్ నియమావళి ప్రకారం బీ సీ-10 , ఎస్ సి-5 , ఎస్ టి-3 , ఓసి-2 సీట్లకు లక్కీ డ్రా నిర్వహించబడుతోంది. కావున్నా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులను తీసుకొని ఆ సమయం లోపు కలశాలకు చేరుకోవాలని కలశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య ఒక ప్రకటన లో తెలిపారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పథకం అమలుపై
# కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సమీక్ష.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఎన్నికైన అన్ని పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పడిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు పనులు చేయించే విధానంపై బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో డి ఆర్ డి ఓ విద్యచందన తో కలిసి నీటిపారుదల, పంచాయతీ రాజ్, అర్అండ్‌బీ, మున్సిపల్, పీఎస్ ఈ డబ్ల్యూ ఐ డీ సీ, ఈ ఈ లతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 643 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు అయిన పనులు అన్నిటినీ రేపటికల్లా ప్రారంభించి,మే నెలాఖరుకల్లా పూర్తి చేయడానికి సంబంధించిన ప్రణాళికలను అన్ని శాఖల సమన్వయంతో సమర్పించాలని ఆదేశించారు. కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలో తాగునీరు, తరగతి గదుల్లో చిన్నచిన్న మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర సమస్యలను గుర్తించి పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పని ఎప్పుడు మొదలు పెడతారు ఎప్పటికీ పూర్తి అవుతుందో ఖచ్చితమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మే 31 లోగా మంజూరు అయిన ప్రతి పనిపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఎలక్ట్రికల్, త్రాగునీరు, టాయిలెట్ మొదలగు పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పని మొదలు పెట్టేముందు పూర్తి అయిన తర్వాత ఫొటోస్ ఆప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ బ్యాంకులలో కమిటీల ఖాతాలు తెరిపించాలని అన్నారు. ప్రతిరోజు పనుల పురోగతి పై నివేదికలు అందజేయాలన్నారు.

వేసవి నీటి ఎద్దడి సమస్య రాకుండా ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో 200 మందికి తగ్గకుండా ఉపాధి హామీ పనులు చేపట్టాలని, ప్రతి గ్రామంలో త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పరిశీలించాలని త్రాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఏదైనా సమస్య తలెత్తిన యెడల సత్వరమే చర్యలు చేపట్టి తాగునీటికి ఇటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఇంటికి నీటి సరఫరా జరగాలని ఎం పి ఓ లను, పంచాయతీ సెక్రెటరీ లను సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అధిక ఉష్ణోగ్రతల దృశ్య రానున్న రోజుల్లో అత్యవసరమైతే తప్ప సెలవు లపై వెళ్లరాదని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో గాలి దుమ్ములు వచ్చే అవకాశం ఉన్నందున మున్సిపల్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకొని రోడ్ లు శుభ్రంగా వుండు విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, విద్య శాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఆర్ అండ్ బి డి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ డి ఈ రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ, రమేష్ కుమార్, డి పి ఎం సిర్ప్ నాగజ్యోతి, రంగారావు, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఎం ఈ ఓ లు,డీఈలు, ఏ ఈ లు, ఏ పి ఎం లు, వి ఓ అధ్యక్షురాలు , మండల సమాఖ్య ప్రెసిడెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22.
2024-25 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వం ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష తేది.28-04-2024 ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని, కావున అట్టి ప్రవేశ పరీక్షకు ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు %హ్ట్జ్రూం:₹/ంవవతీర్.వశ్రీఖఅస్త్రుఖు.న్రశీజ.ఱఅ% వెబ్ సైట్ ద్వారా తమ హాల్ టికెట్ లను పొందగలరనీ ఆయన అన్నారు. పరీక్షలు జరుగు పరీక్ష కేంద్రాల పేర్లు మరియు ప్రిన్సిపాల్ ల యొక్క ఫోన్ నెంబర్లు ఇవ్వడం జరిగిందని, ఏమైనా సమాచారం ఉంటే అభ్యర్థులు తెలుసుకోవాలని ఆయన అన్నారు.
1. భద్రాద్రి కొత్తగూడెం(03)
: 1 ఈఎంఆర్ఎస్, పాల్వంచ - 8317556834,
2)ఈఎంఆర్ఎస్ చర్ల - 9701495907
3) సి ఓ ఈ ( జి), భద్రాచలం %- 8309718381
2. ఖమ్మం (01) .ఈఎంఆర్ఎస్, సింగరేణి %- 9440801575,
కావున విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరు కాగలరని, ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్, తుమికి వెంకటేశ్వర రాజు తెలిపారు.

## ప్లాస్టిక్ వాడడం నిషేధించాలి.

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న కుమారి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు) మిట్ట గూడెంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న కుమారి అన్నారు.
సోమవారం నాడు గురుకుల డిగ్రీ కళాశాల నుండి బాలుర చేత ర్యాలీని ప్రారంభించి ప్లాస్టిక్ వాడడం నిషేధించాలని, కాలుష్యాన్ని నిర్మూలించాలని, అలాగే హరితహారం కింద విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, అడవుల దహనాన్ని అరికట్టాలని, వివిధ స్లోగన్లతో విద్యార్థులు కళాశాల ఆవరణ నుంచి మీట్టగూడెం వరకు ర్యాలీ నిర్వహించారని ఆమె అన్నారు.




ఈ కార్యక్రమంలో బోధనా బృందం, బోటనీ విభాగం అధ్యాపకురాలు సిహెచ్. అపర్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కుమారి ఎం. మనీషా మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ కుటుంబాన్ని పరామర్శించిన రేషన్ డీలర్ జిల్లా అధ్యక్షుడు ఊకే శేఖర్ రావు.

మరణించిన డీలర్ కుటుంబానికి తెలంగాణ రేషన్ డీలర్ సంక్షేమ సంఘం ఎల్లప్పుడు అండగా నిలుస్తుంది.



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 22,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం మామిడి గుండాల గ్రామ రేషన్ డీలర్ వై బిక్షపతి ఈ నెల 11వ తదిన మరణించారు.
సోమవారం రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు ఊకే శేఖర్ రావు, రేషన్ డీలర్ వై బిక్షపతి పెద్దకర్మ కు హాజరయ్యారు.
రేషన్ డీలర్స్ అధ్యక్షులు ఊకే శేఖర్ రావు మాట్లాడుతూ బిక్షపతి పవిత్ర ఆత్మ కు శాంతి కలగాలని, మరియు తన కుంటుంబానికి రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘము అండగా ఉంటుందన్నారు.
ఈ కార్యక్రమం లో రేషన్ డీలర్స్ జి లక్షణ్ రావు పీ.రాయనర్సు , వి.మోతిలాల్, ఈసం భద్రయ్య, ఎల్ రవి. శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక హెూదా కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం రాష్ట్ర ప్రగతికి ప్రత్యేక హెూదా ఒక సంజీవని లాంటిది

ప్రత్యేక హెూదా విషయంలో బాబు, జగన్మోహన్ రెడ్డి ఇద్దరు మౌనంలి
తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (23-04-2024)గూడూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రామకృష్ణారావు
రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యు రామకృష్ణారావు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రగతికి ప్రత్యేక హెూదా ఓ సంజీవిని లాంటిదని ఆయన చెప్పారు. అలాంటి హెూదాను సాధించాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించి తీరాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రత్యేక హెూదా విషయంలో ప్యాకేజీ తీసుకొని చంద్రబాబు మౌనంగా ఉండిపోయారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఉచితాల పేరుతో రాష్ట్ర ప్రజలకు పథకాలు అమలు చేస్తూ ప్రత్యేక హెూదాను విస్మరించారని విమర్శించారు. తిరుపతి జిల్లా గూడూరులో ఆయన మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రత్యేక హెూదా సాధించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.



కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా గూడూరు అసెంబ్లీ స్థానానికి అభ్యర్థిని మార్చింది. చిల్లకూరు గ్రామానికి చెందిన వేమయ్యను అభ్యర్థిగా గతంలో ఆ పార్టీ ప్రకటించింది. అయితే తాజాగా ఆయన స్థానంలో డాక్టర్ యు రామకృష్ణారావును చేర్చింది. దీంతో డాక్టర్ రామకృష్ణారావు కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఆయన బయోడేటా ను ఓసారి పరిశీలిస్తే.....

పూర్తి పేరు :
యు. రామకృష్ణారావు
పుట్టిన తేదీ : 24/05/1958
స్వస్థలం : కోట మండలం జరుగుమల్లి
భార్య : సుజాత (ఈమె డాక్టర్ రమణయ్య ప్రథమ కుమార్తె)
కుమారుడు : డాక్టర్ ప్రణీత్ (%వీణూ%) దంత వైద్య నిపుణులు గూడూరు
కోడలు : సాయి తేజస్విని
(వీరికి ఇద్దరు పిల్లలు అంటే డాక్టర్ రామకృష్ణారావు కు మనమల్లు)
తొలి ఉద్యోగం : తడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. వాకాడు, ఓజిలి, రాపూరు, గూడూరు ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులుగా సేవలందించారు. కోవిడ్ సమయంలో (%ూూాఎఫూ%) విజయవాడలో కమిషనర్ గా పనిచేశారు. ప్రస్తుతం కోటలో ఉంటూ గూడూరులో ప్రైవేట్ క్లినిక్ నిర్వహిస్తున్నారు.

## పీడిత ప్రజల విముక్తికి సిపిఐ (ఎం. ఎల్) చారిత్రక అవసరం.

- సిపిఐ (ఎంఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రజెండా ఆవిష్కరణ!



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి మరియు, సిపిఐ (ఎం-ఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చజిల్లా కూడార్లలో జంగాలపల్లి గ్రామంలో ఎర్రజెండా ఎగురవేసి అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ,జిల్లా నాయకులు ముసలి సతీష్ మాట్లాడుతూ,1969, ఏప్రిల్ 22న సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన రివిజనిస్ట్, నయా రివిజనిస్ట్ విధానాలను తిరస్కరించి చంద్ర పుల్లారెడ్డి, చారు మజుందార్,తరిమేల నాగిరెడ్డి, దేవులపల్లి ల నాయకత్వం లో సీపీఐ ఎం-ఎల్ పార్టీ ని స్థాపించారని అన్నారు.పిడుతుల పక్షాన నిలబడి, దొరలు, పటేల్,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసింది అని అన్నారు. జీతగాళ్ల సమ్మె, కూలిరేట్ల పెంపు,సారా వ్యతిరేక పోరాటాలు జరిగాయని, భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూముల ను ప్రజలకు పంచిపెట్టిందని, పొడును గొట్టి గ్రామాలను నిర్మించిందని అన్నారు, ఈ క్రమంలో అనేక మంది విప్లవకారులు పీడిత ప్రజల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశాలరని తెలిపారు, దేశంలో పీడిత ప్రజల విముక్తి సీపీఐ ఎం- ఎల్ ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు.
దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కరించ బడాలని, ఒక మనిషి మరొక మనిషి దగ్గర దోపిడీ చేయని వ్యవస్థ కావాలని న్యూ డెమోక్రసీ పోరాడుతుందని ఆయన తెలిపారు. మార్క్సిస్టు మహా పాధ్యాయులు లెనిన్ జన్మదినం పార్టీ పుట్టిన రోజుగా నిర్వహించు కుంటున్నామని, ఆయన వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక వర్గం అడుగడుగునా దోపిడీకి అవమానలకు గురవు తుందని, ఆయన అన్నారు . నరేంద్ర మోడీ సబ్కా వికాస్ నినాదం ఒక మాటల గారడి అని అన్నారు . భారతదేశం ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో ఆకలిలో 107వ పర్యావరణంలో 108వ పత్రిక స్వేచ్ఛ లో 150 స్థానంలో ఉన్నదని యు ఎన్ డి పి వెల్లడించిందని ఆయన తెలిపారు. సమస్త సంపద సృష్టించే రైతు, కార్మికుల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే సంపద ఉందని ఆక్షపం నివేదిక వెల్లడించిందని ఆయన తెలిపారు. మోడీ సర్కార్ లౌకిక విలువలని విస్మరించి, ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి ఫాసిస్టు విధానాలతో పరుగులు తీస్తున్నారని ఆయన అన్నారు. కనుక కార్మికులు, రైతులు ఐక్యంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సారన్న సమ్మక్క సారమ్మ లక్ష్మి శారద రజిత రమేష్ రాజు దేవి నాని జయమ్మ రుక్మిని శారద బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హోథీరాం నాయక్:వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం అన్నారుపాడు గ్రామంలో బానోత్ శంకర్ నాయక్-పార్వతి గార్ల కుమారుడు (వినోద్ కుమార్- వెన్నెల) గార్ల వివాహ వేడుకల రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెంగన్నపాలెం %వీూజ% దుద్దుకురి మధుసూదన్ రావు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, పాపుకొల్లు %వీూజ% స్వాతి, మాచినేని సత్యం,ఎల్లంకి పుల్లయ్య, దుద్దుకూరి నరసింహారావు ,సాయిల కృష్ణయ్య,దుద్దుకూరి నరసింహారావు, భూపతి రావు ,శిరంశెట్టి నరసింహారావు, చీమకుర్తి నరేష్ , భూక్య అనిల్, భీమారావు, భాస్కర్, మిరియాల కిరణ్ కుమార్,గ్రామస్తులు, పెద్దలు, తదితరులు పాల్గొనడం జరిగింది

## కల్వరాల గ్రామంలో రైస్ మిల్ ను ప్రారంభించిన మంత్రి జూపల్లి

- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని వీపన గండ్ల మండలం కల్వరాల గ్రామంలో గ్రామ నాయకులు ఉషన్,పెద్ద వెంకటేశ్వర్లు ల ఆహ్వానం మేరకు సోమవారం భాగ్యలక్ష్మి ట్రెడర్స్ రైస్ మిల్ ను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వరాల గ్రామంలో ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరిస్తానని వారికి చెబుతూ, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు, మరియు కల్వరాల గ్రామ యువ నాయకుడు నరసింహ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ గుమస్తా భూక్య ప్రసాదు మరణానికి కారణమైన అధికారులపై తక్షణమే చర్యలు చేపట్టాలి

● ఐ ఎఫ్టి యు ఖమ్మం జిల్లా నాయకులు అమర్లపూడి శరత్.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం అంజనాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో గుమస్తాగా పనిచేస్తున్న భూక్య ప్రసాద్ తనకు రావలసిన నాలుగు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కుటుంబ పోషణ భారం అవుతుందని పంచాయతీ కార్యదర్శి కోరగా స్పందించని పంచాయతీ కార్యదర్శి పై అధికారులకు తెలిపినందున తక్షణమే నువ్వు విధుల నుంచి వెళ్ళిపో పోలీస్ స్టేషన్లో కేసు పెట్టి నిన్ను బయటకు రాకుండా నిర్బంధం చేయిస్తానని బెదిరింపులకు పంచాయతీ కార్యదర్శి పాల్పడగా మనోవేదనకు గురైన భూక్య ప్రసాద్ 28 .0 3. 2024 రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగినది నాటినుండి నేటి వరకుగత 26 రోజులుగా నరకయాతన అనభవించి ఈరోజు ఉదయం భూక్య ప్రసాద్ చనిపోవడం జరిగినది. భూక్య ప్రసాద్ కుటుంబము వీధిన పడ్డది ఆయనమరణానికి కారణమైన పంచాయతీ కార్యదర్శి భూక్యా రమేష్ ను సస్పెండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తన కుటుంబానికి 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశము కల్పించాలని సంబంధిత అధికారులు ఎంపీడీవో .ఎంపీవో. డిపిఓ .లపై తక్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మరణించిన ప్రసాద్ కుటుంబానికి సంతాప ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని వారి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు అన్నివేళలా అన్నదండలు అందిస్తామని వారు తెలిపారు.

## త్రివేణి కి గర్వకారణంగా నిలిచిన సివిల్స్ ర్యాంకర్

● అలేఖ్య .డైరెక్టర్ వీరేంద్ర చౌదరి.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,** భద్రాచలంలో ఇటీవల విడుదలైన యు పి ఎస్ సి ఫలితాల్లో 938వ ర్యాంక్ సాధించిన రావూరి సాయి అలేఖ్య ను త్రివేణి పాఠశాల యాజమాన్యం సన్మానించారు . నగరంలోని త్రివేణి పాఠశాలలో రావూరి సాయి అలేఖ్య ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివి 2011వ సంవత్సరంలో 559 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఈ సంవత్సరం యుపిఎస్సి ఫలితాల్లో 938 వ ర్యాంకును సాధించినందుకు త్రివేణి పాఠశాల పూర్వ విద్యార్థిని అయినందున సాయి అలేఖ్య కు యాజమాన్యం సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థిని సివిల్స్ లో ర్యాంక్ సాధించడం తమకు ఎంతో గర్వంగా ఉందని సాయి అలేఖ్య తన జీవితంలో అత్యున్నత స్థాయిని అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ త్రివేణి కృష్ణవేణి, విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు త్రివేణి పాఠశాల సెంట్రల్ టీం మెంబెర్ సిహెచ్ అప్పారావు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన వర్ష నష్ట నివారణ చర్యలు చేపట్టాలి.

● కొత్తగూడెం శాసనసభ్యులు కోనంనేని సాంబశివరావు.

● జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,** కొత్తగూడెం : జిల్లా వ్యాప్తంగా సోమవారం కురిసిన వడగండ్ల వాన, భారీ ఈదురుగాలులతో తీవ్రంగా నష్టం వాటిల్లిందని, తక్షణమే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టరుకు, విద్యుత్ శాఖ జిల్లా అధికారులకు ఫోన్ చేసి తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భారీగా కురిసిన వడగండ్ల వాన, ఈదురుగాలతో పేదల ఇండ్లు, గుడిసెలు నేలమట్టం అయ్యాయని, విద్యుత్ స్తంభాలు నేలకొరిగి అనేక గ్రామాలు, పట్టణాల్లోని బస్తీలు అంధకారంలోకి నెట్టు వేయబడ్డాయని, తక్షణమే విద్యుత్ పునరుద్ధ పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరారు. ఇల్లు కోల్పోయిన పేదలకు తక్షణ పరిహారం అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పూర్తిగా ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వ గృహ పథకం మంజూరు చేయించాలని కోరారు. మామిడి, మిర్చి ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేపట్టి నష్టాన్ని అంచనా వేయడం ద్వారా ప్రభుత్వ నుంచి పరిహారం అందేలా చర్య తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను కూనంనేని కోరారు.

# వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాల పథకం అమలు చెయ్యాలి

● కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,** వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఎన్నికైన అన్ని పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పడిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు పనులు చేయించే విధానంపై సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో డి ఆర్ డి ఓ విద్యచందన తో కలిసి నీటిపారుదల, పంచాయతీ రాజ్, అర్అండ్బీ, మున్సిపల్, పీఎస్ఈడబ్ల్యూ ఐడీసీ, ఈఈలతో వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 643 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు అయిన పనులు అన్నిటినీ రేపటి కల్లా ప్రారంభించి,మే నెలాఖరు కల్లా పూర్తి చేయడానికి సంబంధించిన ప్రణాళికలను అన్ని శాఖల సమన్వయంతో సమర్పించాలని ఆదేశించారు. కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలో తాగునీరు, తరగతి గదుల్లో చిన్నచిన్న మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర సమస్యలను గుర్తించి పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పని ఎప్పుడు మొదలు పెడతారు ఎప్పటికీ పూర్తి అవుతుందో ఖచ్చితమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మే 31 లోగా మంజూరు అయిన ప్రతి పనిపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఎలక్ట్రికల్, త్రాగునీరు, టాయిలెట్ మొదలగు పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పని మొదలు పెట్టేముందు పూర్తి అయిన తర్వాత ఫొటోస్ ఆప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ బ్యాంకులలో కమిటీల ఖాతాలు తెరిపించాలని అన్నారు. ప్రతిరోజు పనుల పురోగతిపై నివేదికలు అందజేయాలన్నారు.వేసవి నీటి ఎద్దడి సమస్య రాకుండా ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి ప్రతి గ్రామ పంచాయతీలో 200 మందికి తగ్గకుండా ఉపాధి హామీ పనులు చేపట్టాలని, ప్రతి గ్రామంలో త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పరిశీలించాలని త్రాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఏదైనా సమస్య తలెత్తిన యెడల సత్వరమే చర్యలు చేపట్టి తాగునీటికి ఇటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఇంటికి నీటి సరఫరా జరగాలని ఎం పి ఓ లను, పంచాయతీ సెక్రెటరీ లను సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అధిక ఉష్ణోగ్రతల దృశ్య రానున్న రోజుల్లో అత్యవసరమైతే తప్ప సెలవుల పై వెళ్లరాదని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో గాలి దుమ్ములు వచ్చే అవకాశం ఉన్నందున మున్సిపల్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకొని రోడ్ లు శుభ్రంగా వుండు విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, విద్య శాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఆర్ అండ్ బి డి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ డి ఈ రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ, మెప్మా పి డి రాజేష్, డి పి ఎం సిర్ప్ నాగజ్యోతి, రంగారావు, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఎం ఈ ఓ లు, డీఈలు, ఏ ఈ లు, ఏ పి ఎం లు, వి ఓ అధ్యక్షురాలు , మండల సమాఖ్య ప్రెసిడెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి.

● కనీస సౌకర్యాలని నెలకొల్పాలి.● ఐ ఎఫ్ టి యు ఏఐకేఎంఎస్




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,** పాల్వంచ:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యు),అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో పాల్వంచ మండలం రెడ్డి గూడెంలోని ఉపాధి హామీ కూలీల సమస్యలపై సర్వే చేసి జనరల్ బాడీ నిర్వహించారు అనంతరం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ%శీ% నిర్వీర్యం చేస్తుందని బడ్జెట్లో నిధులను తగ్గిస్తూ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం కోసం ప్రభుత్వం పూనుకుంటుందని వారన్నారు. అందులో భాగంగానే నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీసింగ్ తీసుకువచ్చి మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టి కార్మికుల మనోభావాలను దెబ్బ తీస్తుందని వారన్నారు ఏజెన్సీలో ఇంటర్నెట్ సమస్యల తోటి సెల్ ప్రాబ్లం తోటి హాజరు నమోదు కాకపోవడంతో గంటలు తరబడి వేచి చూసి ఆబ్ సెంట్ పడే పరిస్థితి కూడా వస్తుందని వారు అన్నరు. గతంలో మెట్ లు ఉంటే వారిని తగ్గిస్తూ ఇప్పుడు సెల్ పేరుతో నడిపిస్తున్నారని వారన్నారు. పనిచేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేక పెరిగిన ఉష్ణోగ్రతతో అనేకమంది ఎండ దెబ్బకు గురవుతున్నారని వారికి ప్రథమ చికిత్స కూడా అందించే పరిస్థితుల్లో ఈ పాలకులు ప్రభుత్వాలు లేవని అన్నారు. పనిచేసే ప్రదేశంలో ఏఎన్ఎం,మంచినీరు,రవాణా సౌకర్యాలు కల్పించే పరిస్థితి కూడా లేదని అవి కూడా కార్మికుల నుండి వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని ఎలాంటి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 750 రూపాయలు ఇవ్వాలని అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలని అప్లై చేసుకున్న రైతులకి వ్యవసాయ భూములలో పని కల్పించాలని,తట్టలు పారలు పలుకులు టెంటు మజ్జిగ మంచినీరు వైద్యం ప్రభుత్వమే కల్పించాలని వడదెబ్బతో దెబ్బతిన్న కార్మికులకు ప్రభుత్వ వైద్య సౌకర్యం కల్పించాలని, మరణించిన కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఆర్థికాన్ని ఇవ్వాలని వారానికి ఒకసారి మస్టర్ స్లిప్పు చూంచాలని రెండు పూటలా ఫోటోలు తీసే నిబంధనలను రద్దు చేయాలని పిఎఫ్ ఈ ఎస్ ఐ పి ఆర్ సి సౌకర్యాన్ని అమలు చేయాలని ఏపీఓ వాళ్ళని పర్మినెంట్ చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్యగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు వీరమల్ల మల్లయ్య ప్రగతిల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమ,మెట్ లు రామ్మూర్తి జైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,యాస సతీష్ రెడ్డి కార్మికులు లింగయ్య వీరమల్ల ఎలేందర్, నాగమణి,జ్యోతి, మల్లమ్మ,గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి అండగా ఉంటాం..

బాధిత కుటుంబాలను పరామర్శించిన కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని అంగరిగూడెం, చొప్పాలా, రేగుళ్ళ, గొల్లగూడెం గ్రామాలలో నిన్న ఉరుములు గాలి దుమ్ముతో కురిసిన వర్షానికి కూలిపోయిన ఇల్లులను పైకప్పులను పరిశీలించి, అదేవిధంగా పిడుగుపాటుకు మృతి చెందిన గోగు రాంబాబు రైతు కు చెందిన రెండు ఎడ్లను,సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎవరు అధైర్య పడొద్దు అని వారికి జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని భరోసా కల్పించారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్ర సురేష్ , భూక్య అర్జున్ , భూక్య రామదాసు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# రైతు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 22.** బిజెపి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్. సంగం గ్రామం. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల%శీ% బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సిహెచ్ మల్లేష్ యాదవ్. బిజెపి పార్టీ మండలం మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో.

చౌటుప్పల్ మండలం మార్కెట్ ను బిజెపి నాయకులు జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్ మరియు జిల్లా నాయకులు సందర్శించడం జరిగింది.

కందుల తానేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ. రైతులు పండించిన పంట మార్కెట్లో పోసి 15 రోజులు గడుస్తున్న ఇప్పటికి ప్రభుత్వము రైతులకు వెసులుబాటు సౌకర్యాలు కల్పించాలేదని రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని. ఇప్పటికైనా రైతులకు పాలిథిన్ కవర్లు. ఫస్ట్ ఎయిడ్ బాక్స్ . మంచినీరు. టెంటు. తూకం సరిగా చూసుకోవడం. ఇష్టానుసారంగా తరుగు తీసివేయరాదని మాట్లాడినారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.మార్కెట్ వ్యవస్థ పైన ఒక సమగ్రమైన కమిటీ ఏర్పాటు చేసి నిఘాలో ఉండే విధంగా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని. మాట్లాడినారు. దేశ ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని.మోడీ వలనే దేశం సురక్షితంగా ఉంటుందని. రేపు బోనగిరి పార్లమెంటు అభ్యర్థి బుర్ర నర్సయ్య గౌడ్ నామినేషన్ లో బిజెపి కార్యకర్త లు నామినేషన్ ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొనాలని.

భువనగిరి ఖిల్లా పై బిజెపి జెండా ఎగరడం ఖాయమని. ఎవరు ఆపలేరని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమణఓని శంకర్ . జిల్లా ఓబీసీ బిక్షమాచారి. దూడల బిక్షం కన్వీనర్ మండల నాయకులు కాసుల వెంకటేశం. మల్లేశం చౌటుప్పల్ మండలం బిజెపి కార్యకర్తలు మండల నాయకులు జిల్లా నాయకులు రైతు అనుబంధ సంస్థలు. పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అగ్రి ఎలక్ట్రికల్ కో కన్వీనర్ గా ఎంపికైన గాలి ప్రకాష్ నాయుడు



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (22-04-2024)** రాష్ట్ర కిస్సాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సురేంద్ర నాథ్ రెడ్డి సహకారంతో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి గాలి ప్రకాష్ నాయుడుకి రాష్ట్ర అగ్రి ఎలక్ట్రికల్ కో కన్వీనర్ గా సోమవారం సాయంత్రం నియామక పత్రం అందించారు. గతంలో కూడా ప్రకాష్ నాయుడు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి గాను, రాష్ట్ర కౌలు రైతుల కో కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించారు. పార్టీలో క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. దీనిని గుర్తించి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించారు. గాలి ప్రకాష్ నాయుడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనను నమ్మి రాష్ట్ర స్థాయి పదవీ బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా, రాష్ట్ర పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న కరెంటు కష్టాలు కోసం ఎప్పటికప్పుడు రైతుల పక్షాన పోరాడుతానన్నారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

# మంత్రి తుమ్మలపై దాడికి కుట్ర పన్నడం హేయమైన చర్య.

- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి,,
- తల్లాడ మండలం టిడిపి పార్టీ సీనియర్ నాయకులు లి రావూరి రవి ప్రసాద్ నార పోగు ప్రసాద్ బాబు



**ఖమ్మం / తల్లాడ, ఏప్రిల్ 22, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావుపై కొందరు దుండగులు దాడికి కుట్ర పన్నడం హేయమైన చర్య అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూచిపూడి వెంకటేశ్వర్లు దుగ్గిని వెంకటి ఎల్లంకి వెంకటేశ్వర్లు అన్నారు. తల్లాడ మండలం లో మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు. ముగ్గురు ముఖ్యమంత్రుల క్యాబినెట్ లో మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిపై ఇలాంటి దాడికి కుట్ర పన్నడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. జిల్లాలో ఇటువంటి నీచమైన రాజకీయాలు ఏనాడు జరగలేదని అభివృద్ధి ప్రదాతపై కుట్ర పొందటం ఎవరు సహించబోరని హెచ్చరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రెండు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితులుగా మంత్రి తుమ్మల ఉన్నారని గుర్తు చేశారు. ఇటువంటి కుట్రలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కుట్రకు సూత్రధారులు ఎవరో త్వరలోనే తెలుస్తుందని, వారికి తొందరలోనే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.లి ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సరికొండా శ్రీనివాసరాజు, రావూరి రవి ప్రసాద్, పరుచూరి సురేష్ కృష్ణ, దుగ్గినేని వెంకటయ్య, కొమ్మినేని సత్యనారాయణ, నారపోగు ప్రసాద్, టెంట్ సురేష్, యళ్లంకి వెంకటేశ్వర రావు , కందుల నారాయణ, దారా కృష్ణ, కొత్తపల్లి దానయ్య, వెంకటరాజు, తాతారాజు, కోటం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సుద్దాలలో శ్రావణ్ కుమార్ కు ఆత్మీయుల వీడుకోలు....

- ఆత్మీయ ఉద్యోగికి ప్రశం పత్రంతో వీడ్కోలు పలికిన అనంతరం ప్రధానోపాధ్యాయులు వంగవీర రఘు






**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 22:**యాదాద్రి జిల్లా, గుండాల మండలం, సుద్దాల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు కొండోజు శ్రవణ్ కుమార్ పదవి విరమణ మహోత్సవంలో అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగవీర రఘు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆత్మీయ ఉద్యోగి శ్రవణ్ కుమార్ కు శాలువా కప్పి ప్రశంస పత్రం అందజేసి, వీడ్కోలు పలికారు. సోమవారం ఈ సందర్భంగా వంగవీర రఘు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా సుద్దాల లో ఒక ఇంట్లో ఉంటూ, వంట చేసుకుంటూ కష్టసుఖాలను పంచుకోవడం జరిగిందని అన్నారు.మృదు సభవి,సౌమ్యుడు, కార్యదీక్షుడు , ఉద్యోగ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేసే వ్యక్తి శ్రవణ్ కుమార్ అని అన్నారు. ఐదు సంవత్సరాలుగా శ్రవణ్ కుమార్ సార్ తో ఉన్న అనుబంధాన్ని ఆయన వేదికపై పంచుకున్నాడు. వీడ్కోలు వేదికపై కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు, స్నేహితులు పాల్గొని వీడ్కోలు సమావేశంలో పూలమాలలు వేసి, శాలువాతో శ్రవణ్ కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జి.చంద్రకళ ఎఫ్ఎసి సుద్దాల, శ్రవణ్ కుమార్ ప్రధానోపాధ్యాయులు సుద్దాల, వంగవీర రఘు అనంతరం ప్రధానోపాధ్యాయులు, రామకృష్ణ గుండాల ప్రధానోపాధ్యాయులు, సుమన్ వస్తా కొండూరు ప్రధానోపాధ్యాయులు, పెద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారయ్య, యాదగిరి ప్రధానోపాధ్యాయులు వెల్మజాల , లింగస్వామి ప్రధానోపాధ్యాయులు సీతారాంపురం, సీతారాం తెలంగాణ గవర్నమెంట్ పంచాయతి రాజ్ ఇంజనీర్, సుద్దాల ఎసిసి లక్ష్మి, ఉపాధ్యాయులు రవీందర్, డి జనార్దన్ రెడ్డి, టీ.వెంకటేశ్వర్లు, కే ఉమారాణి, పి ఇ టీ.జి అమరేందర్, సిఆర్పి బసవలింగం, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గా డాక్టర్ పాశం సునీల్ కుమార్ నామినేషన్

- పాశం సునీల్ కుమార్ నామినేషన్ కు తరలివచ్చిన జనసమూహం
- గూడూరులో పసుపు జనజాతరలి



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (22-04-2024)**గూడూరు లోని ఆర్టీసీ సర్కిల్ వద్ద నున్న వినాయక స్వామి, ఆంజనేయ స్వామి ఆలయం లో పూజలు చేసి నామినేషన్ కు బయలుదేరిన పాశం సునీల్ కుమార్ నామినేషన్ కార్యక్రమం లో పాల్గున్న కొండేటి గంగ ప్రసాద్, నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కనుమూరు హరిశ్చంద్ర రెడ్డి, టిడిపి అగ్ర నాయకులు

మేళతాళాలు, కేరళ వాయిద్యాలు, తపెట్లు, బాణా సంచా వేడుకలు మధ్య భారీ ర్యాలీ

నామినేషన్ కు తరలివచ్చిన వేలాది మంది జన సమూహం ఎండను సైతం లెక్కచేయని ప్రజలు

అడుగు అడుగునా పూల వర్షం తో సునీల్ కుమార్ కు స్వాగతం పలికిన టిడిపి నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు,గూడూరు ప్రజలు

జన సమూహం తో దద్దరిల్లిన గూడూరు.

గూడూరు ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలాలు చేసిన పాశం సునీల్ కుమార్

మూడు సెట్లు నామినేషన్ వేసిన పాశం సునీల్ కుమార్ ఆయనకు నామినీ గా ఆయన సతీమణి సంధ్య రాణి, కుమారుడు జస్వంత్ కుమార్ లు వేశారు అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించిన పాశం సునీల్ కుమార్ టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే గూడూరు ను నెల్లూరు జిల్లా లో కలిపేస్తాం

గూడూరు ను తిరుపతి లో కలిపిన పాపం వైసిపి దే. గూడూరు పై ఓవర్ బ్రిడ్జ్ నీ పూర్తి చేసిన తరువాత విలేకరుల ముందుకు వస్తా

గూడూరు లో త్రాగునీటి సమస్య లేకుండా వాటర్ స్టోరేజ్ ట్యాంక్ ను నిర్మిస్తా మున్సిపల్ చైర్మన్ గా, ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు గూడూరులోనీ ప్రతీ వార్డులో సిమెంట్ రోడ్లు వేసా ఇప్పుడు గ్యాస్ కనెక్షన్ పేరు తో రోడ్ల ను ధ్వంసం చేశారు

ఎమ్మెల్యే అయినా వెంటనే గూడూరు లోని ప్రతీ వార్డులో సిమెంట్ రొడ్లు నిర్మాణం , డ్రైనేజీ కాలువలు కట్టిస్తా

సునీల్ కుమార్ లోకల్ ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటాడు

టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే గూడూరు కు పరిశ్రమలు తీసుకోని వచ్చి ఉద్యోగాలు, ఉపాధి అవకాశం కల్పిస్తా

వాలంటీర్ లు రాజీనామా చేయద్దు టిడిపి వస్తే వాలెంటర్లీ వ్యవస్థ కొనసాగింపువాలంటీర్ల కు 10వేలు జీతం ఇస్తాం

వైసీపీ వాలంటీర్ లను కార్యకర్తలు గా వాడుకుంటుంది

20లక్షల ఉద్యోగాలు టిడిపి ప్రభుత్వం వస్తే ఇస్తుంది

ఉద్యోగాలు వచ్చే లోపు నిరుద్యోగికి 3వేలు టిడిపి ఇస్తుంది

ప్రతీ రైతుకు సంవత్సరం కు 20వేలు ఇస్తుంది ప్రతీ మహిళకు నెలకు 1500 ఇస్తుంది టిడిపి కీ ఓటు వేసి చంద్రబాబు ను సియం ను చేసుకుందాంనామినేషన్ లో తరలివచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు

ఎండను సైతం లెక్కచేయకుండా నిలబడ్డ ప్రజలను చూస్తే మార్పు తథ్యం మీకు అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ వేడుకోలు

వైసీపీ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలకు మోసపోవద్దని గూడూరు నియోజకవర్గం అసెంబ్లీ కూటమి అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. సోమవారం గూడూరు ఆర్డీవో కార్యాలయంలో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గా పాశం సునీల్ కుమార్ నామినేషన్ కార్యక్రమం చెపట్టారు. నామినేషన్ కార్యక్రమం ర్యాలీనీ గూడూరు ఆర్టీసీ సర్కిల్ నుండి మొదలు పెట్టారు. దింతో గూడూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాల నుండి వేలాది మంది టిడిపి నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు మరియు 5మండలాల నుండి టిడిపి నాయుకులు భారీ ఎత్తున తరలి వచ్చారు. అదేవిధంగా టిడిపి సీనియర్ నాయుకులు కొండేటి గంగ ప్రసాద్, తానంకి నానాజీ,నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కనుమూరు హరిశ్చంద్ర రెడ్డి, శీలం కిరణ్ కుమార్, టిడిపి మండల అధ్యక్షులు గూడూరు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు రాజు, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, చిల్లకూరు మండల అధ్యక్షులు ఉచ్చురు వెంకటేశ్వర్లు రెడ్డి,కోట మండల అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి, వాకాడు మండలం అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, చిట్టమూరు మండలం అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుకులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి ప్రముఖులు పాల్గున్నారు.

నామినేషన్ ర్యాలీ లో పాల్గున్న పాశం సునీల్ కుమార్ ముందుగా వినాయక స్వామి దేవస్థానం, ఆంజనేయ స్వామి దేవస్థానం లో పూజలు నిర్వహించి అనంతరం ఓపెన్ టాప్ వ్యాన్ లో వెక్కి ప్రజలకు అభివాదం చేశారు.

పాశం సునీల్ కుమార్ కు మహిళలు అడుగడుగున హారతులతో స్వాగతం పలికారు. కేరళ వాయిద్యాలు, మంగళ మేళం,తపెట్లు, డి జె సౌండ్ సిస్టం తో బాణా సంచా వేడుకలతో పేపర్ గ్యాస్ బాంబ్ లతో కొలహా లంగా ర్యాలీనీ నిర్వహించారు.

అంతేకాకుండా పసుపు జెండాలతో గూడూరు పసుపు మయం అయ్యింది. సునీల్ కుమార్ కు అడుగు అడుగున ప్రజలు పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మ రథం పట్టారు. మహిళలు డాన్స్ లు వేస్తూ కొలహలం చేశారు. సునీల్ కుమార్ నామినేషన్ గూడూరు లో జాతర ను తలపించింది. టవల్ క్లాక్ వద్ద కు చేరుకొని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం కు పూల మాలలు వేసి నివాళిలు అర్పించి అనంతరం గూడూరు ఆర్డీవో కార్యక్రమంలో పాశం సునీల్ కుమార్, ఆయన సతీమణి సంధ్య రాణి, జస్వంత్ కుమార్ లు మూడు సెట్లు నామినేషన్ లాయర్ వసంత్ కుమార్, గంగ ప్రసాద్, జగన్మోహన్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు తో కలిసి ఆర్డీవో కిరణ్ కుమార్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు.

అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వెలుపల ప్రెస్ గ్యాలరీ లో పాశం సునీల్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు ప్రజలు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి అని అన్నారు.సమసమాజ స్థాపనకు ప్రజలు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.వైసీపీ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలకు మోసపోవద్దని నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధం చాలా ముఖ్యమని సమర్థవంతమైన పాలన అందించే వ్యక్తికే మీ ఓటు వేయండని అన్నారు. మీ బాగోగులు చూడని వైసీపీ నాయకులు ఓట్లు అడిగేందుకు గ్రామాలలోకి వస్తే గట్టిగా నిలదీయండని అన్నారు.

వైసీపీ వాళ్లు చెప్పే అబద్దాలకు మోసపోయి మీ స్వార్థం కోసం, సప్రయోజల కోసం త్యాగం చెయ్యొద్దని సూచించారు. వైసీపీ ఆగడాలను అరికట్టండి లేదంటే వ్యవస్థలను మీ స్వాతంత్రాన్ని, ప్రజాస్వామ్యాన్ని హత్య చేసినట్లు అవుతుందని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో గూడూరు నియోజకవర్గం రైతులకు సబ్సిడీతో బిందు, తుంపర సేద్య పరికరాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. గూడూరు నియోజకవర్గం లో 2వేల కోట్ల రూపాయలు తో అభివృద్ధి చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలు అభివృద్ధి చేస్తామని సునీల్ కుమార్ హామీఇచ్చారు.

జగన్ కల్తీ మద్యం ద్వారా లక్షల కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. అంతే కాకుండా ఈ కల్తీ మద్యం ద్వారా లక్షలాదిమంది ఆడపడుచుల తాళిబొట్లు తెంచాడని ఆరోపించారు. గడచిన ఐదేళ్లలో ఈ వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనతో ఎంతో మందిని పొట్టన పెట్టుకుందని ఆరోపించారు.

మాస్క్?లు అడిగినందుకు డాక్టర్ సుధాకర్?ను హత్యచేశారని, ప్రశ్నించినందుకు రామకృష్ణకు శిరోముండనం చేయించారని సునీల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ప్రజలు కూడా తిరగబడడంతో పరుగులు తీశారని అన్నారు. గూడూరు లో 5000 టిడ్కో ఇళ్లు కట్టించి అందరికీ ఇస్తామన్న జగన్ ఇప్పటి వరకు జిల్లాలో ఒక్కరికైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే లబ్ధిదారులకు ఇళ్లను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం టీడీపీని ప్రజలు ఆదరిస్తున్న విధానాన్ని చూసి వైసీపీకి వణుకు వస్తోందని వ్యాఖ్యానించారు. ప్రజలు తనతోపాటు ఎంపీ వెలగపల్లి వరప్రసాద్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను సునీల్ అభ్యర్థించారు.

గూడూరు ను నెల్లూరు జిల్లా లో కలిపేస్తాం

తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే గూడూరు ను నెల్లూరు జిల్లా లో కలిపేస్తాంఅనీ సునీల్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ విషయం చంద్రబాబు కు తెలియజేస్తే ఆయన స్పందించి ఇటీవల గూడూరు లో జరిగిన మహిళల ఆత్మీయ సదస్సు లో చంద్రబాబు గూడూరు ను నెల్లూరు జిల్లా లో కలిపేస్తాం అనీ వెల్లడించారు అనీ చెప్పారు. గూడూరు ను తిరుపతి లో కలిపిన పాపం వైసిపి దే అన్నారు. గూడూరు పై ఓవర్ బ్రిడ్జ్ నీ పూర్తి చేసే విలేకరుల ముందుకు వస్తాను అనీ తెలిపారు. గూడూరు లో త్రాగునీటి సమస్య లేకుండా వాటర్ స్టోరేజ్ ట్యాంక్ ను నిర్మిస్తాను అనీ చెప్పారు.తాను మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు గూడూరులోనీ ప్రతీ వార్డులో సిమెంట్ రోడ్లు వేసాను ఆ తరువాత ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు రొడ్లు వేసాను. ఇప్పుడు గ్యాస్ కనెక్షన్ పేరు తో రోడ్ల ను ధ్వంసం చేశారుఅనీ అగ్రహం వ్యక్తం చేశారు.

తాను ఎమ్మెల్యే అయినా వెంటనే గూడూరు లోని ప్రతీ వార్డులో సిమెంట్ రొడ్లు నిర్మాణం , డ్రైనేజీ కాలువలు కట్టిస్తాను. సునీల్ కుమార్ లోకల్ ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటాడుగుర్తు పెట్టుకోండి వలస పక్షులను నమ్మద్దు సునీల్ కుమార్ ఓడినా ప్రజల మధ్య నే ఉన్నారు అనీ తెలిపారు. టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే గూడూరు కు పరిశ్రమలు తీసుకోని వచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశం కల్పిస్తాను అనీ చంద్రబాబు హామీ ఇచ్చారు. నేను చంద్రబాబు దగ్గరకు వెళ్లి పరిశ్రమలు తీసుకోని వస్తాను అనీ చెప్పారు.

వాలంటీర్ లు రాజీనామా చేయద్దు టిడిపి వస్తే వాలెంటర్లీ వ్యవస్థ కొనసాగిస్తాము, అంతేకాకుండా వాలంటీర్ల కు 10వేలు జీతం ఇస్తామని తెలిపారు. వైసీపీ వాలంటీర్ లను కార్యకర్తలు గా వాడుకుంటుంది. దయచేసి వాలంటీర్ లు రాజీనామా లు చేయద్దు, రాజీనామా లు ఉప సంహారించుకొని విధుల్లో చేరాలనీ వాలంటీర్ లను ఆయన కోరారు. టిడిపి ప్రభుత్వం వస్తే 20లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే లోపు నిరుద్యోగికి 3వేలు నిరుద్యోగ భృతి టిడిపి ఇస్తుందిఅనీ తెలిపారు.

ప్రతీ రైతుకు సంవత్సరం కు 20వేలు ఇస్తుంది, అర ఎకరా నుండి 5ఎకరాలు ఉన్న రైతులకు 20వేలు ప్రతీ యేటా అందజేయడం జరుగుతుందనీ తెలిపారు. అదేవిధంగా ప్రతీ మహిళకు నెలకు 1500 ఇస్తుంది

వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలకండి, టిడిపి కీ ఓటు వేసి చంద్రబాబు ను సియం ను చేసుకుందాంఅనీపిలుపునిచ్చారు. నామినేషన్ లో తరలివచ్చిన ప్రజలకు కృతజ్ఞతలుతెలిపారు. ఎండను సైతం లెక్కచేయకుండా నిలబడ్డ ప్రజలను చూస్తే మార్పు తథ్యంఅనీ పిస్తుంది అనీ తెలిపారు.అందరికిఅందుబాటులో ఉంటా ఆశీర్వదించండి, ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే గా గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ వేడుకోన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గున్నారు.

# ఇచ్చిన మాటను నెరవేర్చిన రంగాపురం శివారెడ్డి



కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షన్న యువసేన నాయకులు రంగాపురం శివారెడ్డి



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** నర్సాయిపల్లి గ్రామానికి చెందిన ఎజ్జు బుషమ్మ కీర్తిశేషులు ఎజ్జు బొందయ్య లు గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ ఉన్న భూషమ్మ గత కాల నాయకుల హయాంలో భుషమ్మ పై కేటాయించిన సిలిండర్ ని అమ్ముకోవడం జరిగినది ప్రస్తుతం నేటి వరకు కట్టెల పొయ్యి పై వండుకోవడం జరిగింది కావున తన కుమారుడైన ఆంజనేయులు శివారెడ్డి తో మొరపెట్టుకోవడం జరిగింది గెలిచిన ఓడిపోయిన తన చల్లని మనసుతో రంగాపురం శివారెడ్డి ఎజ్జు భూశమ్మ కి గ్యాస్ పొయ్యి ఇప్పిస్తానని రంగాపురం శివారెడ్డి గత కొన్ని రోజుల కింద వారికి మాట ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారమే తన అనుచరులతో ఆమె బాధని తెలుసుకొని . అక్షరాల 6600 రూపాయలతో నాగర్ కర్నూల్ భారత్ గ్యాస్ ఏజెన్సీ లో నూతన భారత్ గ్యాస్ సిలిండర్ మరియు పొయ్యి కనెక్షన్ ని రంగాపురం శివారెడ్డి యువసేన అధ్యక్షుడు అయినా ఎజ్జు అంజి చేతుల మీదగా సోమవారం వారికి నూతన సిలిండర్ అందించడం జరిగింది ఈ సందర్భంగా నర్సాయిపల్లి గ్రామానికి చెందిన ఎజ్జు భుషమ్మ హర్షన్న యువసేన నాయకులు అయినా రంగాపురం శివారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శివారెడ్డి యువసేన అధ్యక్షులు ఎజ్జు అంజి గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఈశ్వరయ్య బెజిని స్వామి శివరాజు ఎజ్జు శివుడు ,, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి ఖిల్లా పై బీజేపీ జెండా ఎగరడం ఖాయం.

బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహా.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 22.** బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహా. మీడియాతో మాట్లాడుతూ దేశ ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని.మోడీ వలనే దేశం సురక్షితంగా ఉంటుందని. రేపు బోనగిరి పార్లమెంటు అభ్యర్థి బుర్ర నర్సయ్య గౌడ్ నామినేషన్ లో బిజెపి కార్యకర్త లు నామినేషన్ ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొనాలని.

భువనగిరి ఖిల్లా పై బిజెపి జెండా ఎగరడం ఖాయమని. ఎవరు ఆపలేరని అన్నారు.

# రాహుల్ ను ప్రధానిగా చూద్దాం.

- బలరాం గెలుపు అభివృద్ధికి మలుపు.
- బలరాం నాయక్ గెలుపును కోరుతూ భద్రాచలంలో పొదెం, తెల్లం, బలరాం నాయక్ విస్తృత ప్రచారం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,దేశానికి సుస్థిరత కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని, అందుకే ప్రధానిగా రాహుల్ ని చేయాలనీ, త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన పోరిక బలరాం నాయక్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని డిసిసి అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపును కోరుతూ సోమవారం భద్రాచలం పట్టణంలోని పలు ప్రధాన కూడల్లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ తో కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ... ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలివీస్తోందని దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏర్పడ బోనుందని ఆయన జోష్యం చెప్పారు. ప్రజలంతా అభివృద్ధిని కోరుకుంటున్నారని తెలిపారు.
రాష్ట్ర, దేశ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్న విశ్వాసం ప్రజల్లో కలిగిందన్నారు. మోడీ ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా ప్రజల మార్పును కోరుకున్నారో, అదే మార్పును దేశవ్యాప్తంగా కోరుకుంటున్నారని తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి పోరిక బలరాం నాయక్ ను గెలిపించడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. భద్రాచలం ఏజెన్సీని అన్ని హంగులతో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.
త్వరలోనే పుణ్యక్షేత్ర ప్రగతి జరుగుతుందని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు నలుపు దుర్గాప్రసాద్, ఇంచార్జి తోటకూర రవిశంకర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎసి సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.ఏ.రసూల్,యశోద రాంబాబు, తమ్మల్ల వెంకటేశ్వర రావు, అడబాల వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దారా తరుణ్ మిత్ర, యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, నియోజకవర్గ అధ్యక్షులు చింతిర్యాల సుధీర్, కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు, కోళ్లపూడి వరుణ్, మద్దాలి రాము, బసవరాజు, కాపుల శ్రీను, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సరిత, హసీనా, వసీమ, జయ, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు గర్నెపల్లి అశోక్ కుమార్, శీలం రామ్మోహన్ రెడ్డి, రత్నం రమాకాంత్, నవాబ్, యలమంచిలి చిన్నా, రాజీవ్ బాను మైనారిటీ సెల్ అలీమ్ తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన దామచర్ల జనార్దన్



22ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి( పెంచలయ్య)
ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు నియోజవర్గ సమన్వయ కమిటీ సమావేశం సోమవారం దామచర్ల జనార్దన్ నిర్వహించినారు ఒంగోలు మాజీ శాసనసభ్యులు,తెలుగుదేశం ,.ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఈనెల 24న బుధవారం రోజున మీ అందరి ఆశీస్సులతో నామినేషన్ వేయబోతున్న మీ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.బుధవారం ఉదయం 8.00 గంటలకు వల్లూరమ్మ తల్లి దేవస్థానం నందు పూజానంతరం ర్యాలీగా బయలుదేరి ఒంగోలు నగరంలోని మినీ స్టడీ మద్దుకు చేరుకొని, అక్కడ ఉదయం 9.00 గంటల నుండి కార్యకర్తలు మరియు నాయకులతో కలిసి నడుచుకుంటూ నామినేషన్ వేయుచున్నానని తెలియజేశారు.డివిజన్ మరియు గ్రామాల వారిగా తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ పార్టీల నాయకుల మరియు కార్యకర్తల అందరూ మీ పరిధిలో వున్నా ప్రజలను తెలియజేసి పెద్ద ఎత్తున పాల్గొనేలా మీరందరూ బాధ్యత తీసుకొని పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు..ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ యోగయ్య యాదవ్, మంత్రి శ్రీనివాసరావు, యుక్కల తులసిరావు, మారెళ్ల వివేకానంద, కొఠారి నాగేశ్వరావు,కామేపల్లి శ్రీనివాసరావు, షేక్ కపిల్ బాషా, ఎద్దు శశికాంత్ భూషణ్, ములుగా రమేష్, పి వెంకటేశ్వరెడ్డి, బండారు మదన్,తదితరులు పాల్గొనడం జరిగినది.

## స్వచ్ఛందంగా వైసీపీ పార్టీలో చేరుతున్నారు



22ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి(పెంచలయ్య)
వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నచ్చి స్వంచందంగా పార్టీ లో చేరుతున్నారని వైసీపీ ఎం యల్ ఎ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు నగరంలోని 4 డివిజన్ లారీల కుంట కు చెందిన టీడీపీ మహిళలు షేక్ నూర్, అంకమ్మ ఆదర్యంలో శాంత కుమారి , దయ కుమారి, కోటేశ్వరి, సులోచన, నందిని సునీత, లక్ష్మి, బేగం, రషిదా, శివ, సాంబ, రజియా, జరినా, మరో,30 మంది ఒంగోలు శాసనసభ్యులు బాలినేని నివాసంలో , మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వారికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అందరు వైసీపీ పార్టీ గెలుపు కోసం పని చేయాలనీ బాలినేని వారికీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన మహిళలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పథకాలు ద్వారా మేము లబ్ధి పొందామని , గత తెలుగుదేశం పార్టీలో ఉన్న మాకు ఎటువంటి పథకాలు అందలేదని, డ్వాక్రా రుణాలు కూడా రుణమాఫీ చేయలేదని , జగన్ మోహన్ రెడ్డి వచ్చిన తరువాత డ్వాక్రా రుణాలు మాఫీ చేయడంతో పాటు సంక్షేమ పథకాలు ఇళ్ల వద్దకే అందించారు కాబట్టి మేము స్వచ్ఛందంగా వైసీపీలో చేర్చుడం జరిగిందన్నారు.వైసీపీ గెలుపు కోసం పని చేస్తామని మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాస్ రెడ్డిని గెలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బొమ్మేనేని మురళి, 50వ డివిజన్ అధ్యక్షులు జల్లిపల్లి సురేష్ , షేక్ అబూబకర్, షేక్ జుబేదా బాజీ, మున్నా, సాదిక్, ఒంగోలు బుజ్జి, రాహమ్ తుల్లా తదితరులు పాల్గొన్నారు.

# కంచే చేను మేస్తే ఎలా..?

బిఆర్ఎస్ లో కోట్లు సంపాదించిన వారే పార్టీకి ద్రోహం చేసి అధికార పార్టీలో చేరారు
పదవి అనుభవించిన వారే పార్టీని నట్టేట ముంచారు
నిజమైన కార్యకర్తలు పార్టీకి అండగా ఉంటున్నారు
కంచర్ల కృష్ణారెడ్డి గెలుపుకై కృషి చేద్దాం
27వ తేదీన భారీ ర్యాలీకి కార్యకర్తలు సన్నద్ధం కావాలి
కార్యకర్తల సమావేశంలో
ఎన్నికల ఇంచార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 22: కంచె చేను మేస్తే ఎలా అని బిఆర్ఎస్ పార్టీలో కోట్లు సంపాదించిన వారే పార్టీకి ద్రోహం చేసి గుడ్ బై చెప్పి వెళ్లి పోతున్నారని పదవి అనుభవించిన వారే పార్టీని నట్టేట ముంచారని కష్టకాలంలో నిజమైన కార్యకర్తలు పార్టీగా అండగా ఉన్నారని హుజూర్నగర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ ఆదేశాలమేరకు మఠంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అధ్యక్షతన మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశం సోమవారం లక్ష్మి నరసింహ పంక్షన్ హాల్ లో జరిగింది.
ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ పార్లమెంట్, ఎన్నికల హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి మరియు హుజూర్నగర్ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి
సమావేశంలో వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపుకై ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త పనిచేసి, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకే కృషి చేయాలని సూచించారు. గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండి తెలంగాణ రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ పథకాలని ప్రజలకి చెప్పి మోసగించారని, మరల వారు అబద్ధపు ప్రచారాలతో గెలవాలని చూస్తున్నారని, మరలా ఇంకొకసారి వారికి అట్టి అవకాశం ఇవ్వకుండా మనందరం కృషిచేసి మన అభ్యర్థిని గెలిపించుకోవాలని తెలిపారు.
పార్టీలో పదవులు అనుభవించి ఇతర పార్టీలకు వెళ్తున్న వారు ఆ పార్టీలో కూడా విలువను కోల్పోతారని వారిని నమ్మే పరిస్థితిలో లేరని ఈ సందర్భంగా తెలియజేశారు బి ఆర్ఎస్ పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తుంచుకొని వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని సూచించారు.
ఈనెల 27న నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి పాల్గొంటున్న మఠంపల్లి ర్యాలీకి పార్టీ కుటుంబ సభ్యులందరూ భారీ ఎత్తున తరలివచ్చి పార్టీ బలాన్ని తెలియజేయాలని అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మిర్యాలగూడ బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.
ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పిండిప్రోలు రామచంద్రయ్య జడ్పిటిసి బానోతు జగన్ నాయక్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు, డిసిసిబి, పిఏసిఎస్ డైరెక్టర్లు, ఉపసర్పంచ్లు, మండల కమిటీల సభ్యులు, గ్రామ కమిటీల సభ్యులు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

**ప్రకృతి పరిరక్షణ తోనే మానవాళికి మనుగడ**
**జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుశార్ల సత్యనారాయణ**

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 22:ప్రకృతి పరిరక్షణ తోనే మానవాళికి మనుగడ ఉంటుందని జలసాదన సమితి జాతీయ అధ్యక్షులు దుశార్ల సత్యనారాయణ, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు తెలిపారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలోని కక్కిరేణి గ్రామంలో నిర్వహించిన ధరిత్రి దినోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న కాలుష్యం, విచ్చలవిడిగా వినియోగమవుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు వినియోగంతో భూమి దెబ్బ తింటుంది.సహజ వనరుల వినియోగం అదుపు తప్పింది.వనాల కొత్త, తీరా వ్యవస్థల విధ్వంసం తో పర్యావరణం దెబ్బ తింటుంది. మానవ తప్పిదాలు వల్ల గాలి, నీరు, నేల కాలుష్యానికి గురవుతున్నాయి. ఫలితంగా మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్నది. దీనిని దృష్టిలో పెట్టుకొని భూమినీ కాపాడుకోవాలని ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ సహజ వనరులను కాపాడుకోవడం తో పాటు, భూతాపం కట్టడికి చర్యలు తీసుకోవాలి. విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంచాలి కోరుతూ ధరిత్రి దినోత్సవ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి అనంతరం ధరిత్రి ప్రతిజ్ఞ తో పాటు ఓటర్ చైతన్య ప్రతిజ్ఞ కుడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్షర అనాధ ఆశ్రమ నిర్వాకుడు మేదరి కిరణ్ కుమార్ , సామాజిక కార్యకర్త వేముల సైదులు, సీఐడిసి ఇన్స్ట్రక్టర్ మెట్టు మధు,రాధ , అజ్మద్,అర్జున్ , డేమో నవ్య ,కన్నెబోయిన యాదయ్య, విజయలక్ష్మి , సైదమ్మ ,కనకమ్మ ,యశోద , అనిత,అశ్విని,అఖిల,సరిత , నర్మద,అశ్విని,మమత తదితరులు పాల్గొన్నారు.






# సమసమాజ స్థాపన లక్ష్యంగా సిపిఐ ఎంఎల్ ఆవిర్భావం!!

- CPI(ML) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి బిక్షపతి!!



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 22:పీడిత ప్రజల విముక్తి సమసమాజ స్థాపన లక్ష్యంగా సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవిర్భవించిందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు
ఆలేరు న్యూ డెమోక్రసీ కార్యాలయం వద్ద లెనిన్ 154 వ జయంతి సిపిఐ ఎంఎల్ ఆవిర్భావం పురస్కరించుకొని అరుణ పతాకాన్ని ఎగురవేసి కామ్రేడ్ లెనిన్ కు మౌనం పాటించి నివాళులర్పించారు ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు సోషలిస్ట్ యోధుడు కామ్రేడ్ లేని ప్రపంచ పీడిత ప్రజలకు మార్గదర్శిగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడని కొనియాడారు సమాన పనికి సమాన వేతనం దక్కాలని పని శ్రమకు తగ్గ వేతనం అందాలని శ్రామికుల పక్షాన పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు
దేశంలో బూర్జువా విధానాలకు తీరోదకాలిస్తూ పెట్టుబడిదారీ విధానాన్ని తిరస్కరిస్తూ పార్లమెంటరీ పందాకు తిలోదకాలిస్తూ సాయుధ పోరాటం ఏకైక మార్గమని 1969 ఏప్రిల్ 22న సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు దేశంలో అర్ధవలస అర్ధ భూస్వామ్య వ్యవస్థ కొనసాగుతుందని దున్నేవానికి భూమి దక్కాలని విప్లవ మే ఏకైక మార్గమని నమ్మి ప్రతిఘటన పోరాటాలతో పీడిత ప్రజల కు కూడు గూడు గుడ్డ దక్కుతాయని భావించి విప్లవ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు వ్యవసాయక విప్లవం ఇరుసుగా నూతన ప్రజా స్వామిక విప్లవం కోసం ఎందరో తమ ప్రాణాలను అర్పించారని అన్నారు నేడు ఎర్రజెండా పేరుతో కొనసాగుతున్న సిపిఐ సిపిఎం రివిజనిస్టు పార్టీలు పాలకవర్గాలతో సీట్ల కోసం వెంపర్లాడుతున్నారని విమర్శించారు ఆనాడే వీరి విధానాలను తిప్పికొడుతూ కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి పార్లమెంటును బాతాకాని క్లబ్ గా విమర్శిస్తూ పార్లమెంటు ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం కావని నమ్మి రాజీనామా చేసి సాయుధ పోరాట పందాకు ఊతమిచ్చాడని గుర్తు చేశారు
నేడు ఓట్లు సీట్లు ద్వారా గద్దెనికి ప్రజలను దోచుకోవడానికి నేడు పాలకవర్గాలు ఎన్నికలను ఒక వేదికగా ఉపయోగించుకుంటున్నాయని విమర్శించారు నేడు జరగబోతున్న పార్లమెంటరీ ఎన్నికలు పెట్టుబడిదారులు సామ్రాజ్యవాదులకు ఊడిగం చేయడానికి అధికారం చేయించుకోవడానికి కుట్రలు పన్నుతూ ధన ప్రవాహంతో ఎన్నికలకు వస్తున్నారని విమర్శించారు అధికారంలో ఉన్న బిజెపి ఈ దేశ రాజ్యాంగాన్ని మార్చడానికి మాకు 400 సీట్లు ఇవ్వండి అని బహాటంగా ప్రకటించడం ప్రజాస్వామ్యానికి తీరని ముప్పు వాటిల్ల పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కావున బిజెపి పాసిస్తూ విధానాలను తప్పికొడుతూ మోడీ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు కావున పార్లమెంటరీ ఎలక్షన్లో పాలకవర్గాల అభ్యర్థులను నిలదీయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ నాయకులు కళ్లెపు ఆడ వెయ్య నేరేడు స్వామి మామిడాల సోమయ్య మామిడాల బాల మల్లేష్ ఐఎఫ్టియు జిల్లా నాయకులు పంజాల మురళి ఇక్కిరి సిద్దులు %జూఎశ్రీ% జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి

- చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి



సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: కొల్లాపూర్ మండలం మాచినేని పల్లి గ్రామానికి చెందిన పాశమోని ఈశ్వరయ్య – లక్ష్మి ల ఆహ్వాన మేరకు వారి కూతురు పూజిత వివాహ వేడుకల్లో పాల్గొన్న కొల్లాపూర్ మాజీ ఎంపీపీ మరియు చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి అనంతరం ఆమె నూతన వధూవరులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండాలని వారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రత్న ప్రభాకర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## బాలినేని శ్రీనివాసులు రెడ్డి నామినేషన్ కి భారీగా తరలివచ్చిన అభిమానులు



22 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య ) నామినేషన్ సందర్భంగా దద్దరిల్లిన ఒంగోలు నగరం ఎక్కడ సూచిన వైసీపీ కార్యకర్తలు అభిమానులు నామినేషన్ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బాలినేని ఒంగోలు నగరంలో వైసీపీ యమ్ యల్ ఏ అభ్యర్థి గా బాలినేని శ్రీనివాసులు రెడ్డి సోమవారం నామినేషన్ వేశారు నగరంలో భారీగా ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయడం జరిగింది బాలినేని నామినేషన్ వేసే సమయంలో అయన అభిమానులు స్వంచందంగా తరలివచ్చారు ఎక్కడ చూసిన అభిమానులు కార్యకర్తలు ఉన్నారు